

ఆటోనగర్‌లోని ఓ ఇంట్లో బురదను బయటికి తోసేస్తున్న బాధితులు



ఆటో పనికిరాకుండా పోయింది..



ఏడాది క్రితం ఆటో నగర్‌లో అద్దె ఇంట్లో చేరాము. ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాము. వరద నీరంతా ఇంట్లోకి చేరాయి. వస్తువులు, సరుకులు, దుస్తులు ఏమాత్రం ఉపయోగపడకుండా పోయాయి. జీవనోపాధి కల్పించే ఆటో వరద నీటిలో మునిగి పనికిరాకుండా పోయింది. ఇలాంటి పరిస్థితి వస్తుందని అనుకోలేదు. ప్రభుత్వమే మమ్మల్ని ఆదుకోవాలి.

- నూర్జహన్, ఆటోనగర్


దిక్కుతోచని స్థితి..


పనికిరాకుండాపోయిన తిండిగింజలు


ద్విచక్రవాహనాన్ని రిపేరీ చేసుకుంటూ..

నీరు.. కన్నీరు..!

దెబ్బతిన్న ఆటోలు.. ద్విచక్ర వాహనాలు
నిత్యావసరాలు, దుస్తులు, సామగ్రి నీటిపాలు

రెండు వందలకు పైగా కుటుంబాలకు నష్టం
పండమేరు ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు

వరద నీటితో బజారున పడ్డ పేదలు


ఆటోనగర్‌లో వస్తువులను బయట ఆరబెట్టిన దృశ్యం.. ఇంటిలోపల ధ్వంసమైన సామగ్రిని చూపుతున్న బాధితులు




వనమిత్ర పార్కులో వరద బాధితులు

అనంతపురం రూరల్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): పండమేరు వరద వందలాది కుటుంబాలకు తీవ్ర నష్టం కలిగించింది. రూరల్ మండలం ఉప్పరపల్లి పరిధిలోని పలు కాలనీలు నీట మునగడంతో పలువురు కట్టు బట్టలతో మిగిలారు. అధికారిక లెక్కల ప్రకారం 202 కుటుంబాలు ముంపు బారిన పడ్డాయి. ఆటో నగర్, గురుదాస్ కాలనీ ప్రజలు ఎక్కువగా నష్టపోయారు. ఇళ్లలోకి వరద నీరు చేరడం నిత్యావసర సరుకులు, సామగ్రి, దుస్తులు చాలావరకు కొట్టుకుపోయాయి. టీవీ, ఫ్రిడ్జ్ తదితర ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ వస్తువులు పాడైపోయాయి. ఇందిరమ్మ కాలనీ, జగనన్న కాలనీల్లో ఆటోలు నీటమునిగాయి. ద్విచక్రవాహనాలు పదుల సంఖ్యలో నీట మునిగాయి. వాటి మరమ్మతులకు భారీగా ఖర్చవుతుందని, తమ ఉపాధికి గండి పడిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలలో ఎటు చూసినా ఇళ్లలో బురద నీటిని తొలగిస్తూ, దుస్తులను, సామగ్రిని కడిగి ఆరబెడుతూ కనిపించారు. మరికొందరు వాహనాలను రిపేరీ చేసుకుంటూ కనిపించారు. కొన్ని మరమ్మతు చేసినా ఉపయోగం ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు.

ముమ్మరంగా సహాయక చర్యలు

ముంపు బాధితులకు రెవెన్యూ, అగ్నిమాపక, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు బుధవారం సాయం చేశారు. రెవెన్యూ అధికారులు నష్టపోయిన వారి వివరాలను నమోదు చేసుకున్నారు. వారికి భోజనాలు, అల్పాహారం సమకూర్చారు. వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ అధికారులు బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. అగ్నిమాపక సిబ్బంది రహదారులను శుభ్రం చేశారు.

సర్వం కోల్పోయాం..



మూడేళ్లుగా కాలనీలో ఉంటున్నాం. టీవీ టవర్ దగ్గర హోటల్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాం. ఇంట్లోకి వరద నీరుచేరడంతో దుస్తులు, నిత్యావసరాలు మొత్తం తడిసిపోయాయి. సామగ్రి కొట్టుకుపోయింది. బట్టలు, బియ్యం పనికి రాకుండా పాయాయి. ఫ్రిడ్జ్, ఇతర సామగ్రి నీటిలో తడిసి చెడిపోయాయి. తినడానికి తిండి లేదు. ఉండటానికి నీడ లేదు. సర్వం కోల్పోయాం. ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలి. **- వెంకటలక్ష్మి, ఆటోనగర్**

GUNTAKAL MUNICIPALITY
e-procurement Tender Notice

S.NO	e-Tender Notification No	No of work	Estimate Cost in lakhs
1	13/2024-25/GENERAL FUNDS/E3 dated:23.10.2024	15	Rs 89.55
2	14/2024-25/GENERAL FUNDS/E3 dated:23.10.2024 Short Tender	3	Rs 33.40
3	12/2024-25/GENERAL FUNDS/E3 dated:23.10.2024 2nd Call Short Tender	1	Rs 2.00

Further details can be seen at e-procurement market place i.e., www.tender. apeprocurement.gov.in

Commissioner
Guntakal Municipality

వరదల కాలం.. జాగ్రత్త : కలెక్టర్


అధికారులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం టౌన్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): వరదల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సూచించారు. జేసీ శివనారాయణశర్మ, డీఆర్వో రామక్రిష్ణారెడ్డితో కలిసి ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఇరిగేషన్ అధికారులతో బుధవారం రాత్రి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాలు కురవడంతో ఇప్పటికే చాలా చెరువులకు నీరు చేరిందని అన్నారు. తుఫాను ప్రభావంతో మళ్లీ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోందని అన్నారు. అందుకే అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. చెరువులు, నదులు, వాగుల వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలలో ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. వరద ఉధృతి తగ్గేదాకా పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నీరు నిల్వ ఉండే ప్రాంతాలలో పారిశుధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. ఎక్కడ ఏ సమస్య వచ్చినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

రక్తదానంతో మరొకరికి పునర్జన్మ

ఎస్పీ జగదీష్


మాట్లాడుతున్న ఎస్పీ జగదీష్

అనంతపురం క్రైం, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): రక్తదానం చేయడం మరొకరికి పునర్జన్మ ఇవ్వడమేనని ఎస్పీ జగదీష్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఇటుకలపల్లి పోలీస్‌స్టేషన్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎస్కేయూ తదితర ప్రాంతాల నుంచి యువత తరలివచ్చి వంద యూనిట్ల రక్తాన్ని దానం చేసింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సమాజ భద్రత, రక్షణ కోసం పోలీసులు ప్రాణత్యాగం చేస్తున్నారని అన్నారు. అమరుల సేవలు, త్యాగాలను స్మరించుకుంటూ సంస్మరణ దిన, వారోత్సవాలను జరుపుకుంటున్నామని అన్నారు. యువత జవాబుదారీతనంగా వ్యవహరించాలని సూచించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం ప్రమాదకరమని అన్నారు. గంజాయి, మద్యం వంటి మత్తుకు బానిసలు కావడం వల్ల జీవితాలు నాశనమౌతాయని అన్నారు. మత్తుకు, దురలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఇటుకలపల్లి సీఐ హేమంత్‌కుమార్, ఎస్ఐ విజయ్‌కుమార్, జీజీహెచ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైద్యులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

రైల్వే సమస్యలను పరిష్కరించండి

ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ


సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేస్తున్న అంబికా

అనంతపురం అర్బన్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): రైల్వే సమస్యలను పరిష్కరించాలని సికింద్రాబాద్ సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్‌ను ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కోరారు. ఎంపీ ఆయనకు బుధవారం వినతి పత్రం అందజేశారు. బెంగళూరు ప్యాసింజర్‌ను అనంతపురం వరకు పొడిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను అమలు చేయాలని కోరారు. రాజధాని ఎక్స్‌ప్రెస్ అనంతపురం స్టేషన్‌లో నిలుపుదలను త్వరగా అమలు చేయాలని, అనంతపురం రైల్వే స్టేషన్‌లో లిఫ్ట్ పనులను పూర్తి చేయాలని కోరారు. అనంత రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని, కిసాన్ రైలును ప్రారంభించాలని కోరారు.

కెనరా బ్యాంక్ Canara Bank
ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్ (7294), కడప
2వ అంతస్తు, కెనరా బ్యాంక్ బిల్డింగ్, 7 రోడ్స్, కడప. ✆ 7901626759, 7901626769

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
M/s కేశవరెడ్డి ఎడ్యుకేషనల్ ట్రస్ట్, డి.నెం.2-402 నుండి 408, పొదరాళ్ల గ్రామం, అనంతపురం జిల్లా-515 731. (1) శ్రీమతి బి. మాధవిలత, భర్త: వెంకట సుబ్బయ్య, డి.నెం.2-428-53-A3-1, బాలాజీ కాంప్లెక్స్, నంద్యాల-518501. 2) శ్రీమతి. సి. శ్రీదేవి, భర్త: ఆర్. శ్రీనివాసరావు, యల్లూరు గ్రామం, బి.వి. నగర్ పోస్టు, గోస్పాడు మండలం, కర్నూలు జిల్లా-518573. 3) శ్రీమతి. ఎస్. యశోద, తండ్రి: ఎస్. కేశవరెడ్డి, డి.నెం. 2-428-53-A3-1, బాలాజీ కాంప్లెక్స్, నంద్యాల-518501. 4) శ్రీమతి ఎస్. శివ భారతి, భర్త: ఎస్. కేశవరెడ్డి, డి.నెం. 2-428-53-A3-1, బాలాజీ కాంప్లెక్స్, నంద్యాల-518501. 5) శ్రీ. కేశవరెడ్డి నాగిరెడ్డి, తండ్రి: ఎస్. సుబ్బారెడ్డి, డి.నెం.2-428-53-A3-1, బాలాజీ కాంప్లెక్స్, నంద్యాల-518501.

డియర్ సర్ / మేడమ్

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎం. బ్రాంచ్, కడప యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ: M/s కేశవరెడ్డి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వారిని బకాయి రూ. **4,22,23,480.90 (అక్షరాల నాలుగు కోట్ల ఇరవై రెండు లక్షల ఇరవై మూడు వేల నాలుగు వందల ఎనభై రూపాయలు మరియు తొంభై పైసలు)** మరియు వడ్డీతో కలిపి మొత్తం సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ సెక్యూర్డ్ క్రెడిటార్ గారు చట్టం నందలి సెక్షన్ 13(2) ప్రకారం తేది **15.06.2015**న పైన తెలిపిన మీ అందరికీ **డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేది. 07.09.2015**న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక **స్వాధీనం తీసుకున్నారు** మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును **ఈనాడు** (తెలుగు) & **ది హిందూ** (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది. 10.09.2015 న ప్రచురించడమైనది.

మీరు తేది. 08.10.2024 నాటికి చెల్లించవలసిన బకాయి **రూ. 23,22,62,251.11/- (అక్షరాల ఇరవై మూడు కోట్ల ఇరవై రెండు లక్షల అరవై రెండు వేల రెండు వందల యాభై ఒక రూపాయలు మరియు పదకొండు పైసలు)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002, నందలి రూల్ 8(6) ప్రకారం మీకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.

(ఎ) అటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు/అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 19.10.2024, ప్రదేశం: కడప — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

పబ్లిక్ నోటీసు

మేము ఇక్కడ వ్రాసిన ("షెడ్యూల్ ప్రాపర్టీస్") షెడ్యూల్‌లో మరింత ప్రత్యేకంగా వివరించిన భూమి యాజమానుల శీర్షికను పరిశీలిస్తున్నాము. విక్రయం, బదిలీ, మార్పిడి, అసైన్‌మెంట్,విల్,విడుదల, ఉపసంహరణ, డిక్రీ లేదా ఆర్డర్ ద్వారా షెడ్యూల్ ప్రాపర్టీస్‌లో లేదా దానిలోని ఏదైనా భాగంలో ఏదైనా వ్యక్తి హక్కు, టైటిల్, దావా, ప్రయోజనం, డిమాండ్ లేదా ఆసక్తిని కలిగి ఉంటే లేదా క్లెయిమ్ చేస్తే ఏదైనా న్యాయస్థానం, భారం, తనఖా,లీజు,తాత్కాలిక హక్కు,ఛార్జ్,నిర్వహణ,లైసెన్స్, బహుమతి,వారసత్వం, అవిభక్త వాటా, స్వాధీనం,సౌలభ్యం,ట్రస్ట్,టిట్లెస్ట్,సబ్‌లీజు,అద్దె, ఉప-అద్దె, సెలవు మరియు లైసెన్స్,లిస్‌పెండెన్‌లు, సౌలభ్యం, ఎంపికలు,మొదటి తిరస్కరణ హక్కు లేదా ఏదైనా స్వభావం లేదా ఇతరత్రా లేదా ఎలదైనా ,లేదా ఏదైనా ఒప్పందం కింద, దస్తావేజు, పత్రం లేదా న్యాయవాది యొక్క అధికారం లేదా ఏదైనా అభ్యంతరం/లు ఏ పద్ధతిలో అయినా తెలియజేయడం అవసరం ఈ నోటీసు తేదీ నుండి 7 (ఏడు) రోజులలోపు క్రింద సంతకం చేసిన వారి క్రింద పేర్కొన్న చిరునామలో దిగువ సంతకం చేసిన వారికి, దానికి మద్దతుగా నోటరీ చేయబడిన/ధృవీకరించబడిన డాక్యుమెంటరీ రుజువు యొక్క నిజమైన కాపీలతో వ్రాతపూర్వకంగా. విఫలమైతే టైటిల్ యొక్క శీర్షిక అని భావించబడుతుంది. షెడ్యూలు ప్రాపర్టీలు స్పష్టంగా, చెల్లుబాటు అయ్యేవి మరియు విక్రయించదగినవి మరియు షెడ్యూల్ ప్రాపర్టీలపై ఎవరికీ ఎలాంటి హక్కులు, టైటిల్,ఆసక్తి,దావా,డిమాండ్ ఉండవు. సపోర్టింగ్ డాక్యుమెంట్లు లేని ఏదైనా క్లెయిమ్‌లు స్వీకరించబడవు. దయచేసి మీ కవరుపై ఆంధ్రప్రదేశ్, శ్రీ సత్యసాయి అని గుర్తు పెట్టండి.

షెడ్యూలు ప్రాపర్టీలు (భూమి యొక్క వివరణ)

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ సత్యసాయి, అనంతపురం జిల్లా, కనగానపల్లి, కంబదూరు తాలుకా, కె ఎస్ పాళ్యం, పల్లూరు, రాళ్లఅనంతపురం, గుడ్డం గ్రామాలు మరియు మరింత ప్రత్యేకంగా క్రింద వివరించబడిన సుమారు 74.75 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న స్థిరాస్తి యొక్క మొత్తం ముక్క మరియు పార్శిల్

క్ర.సం.	గ్రామం/మండలం/జిల్లా	Syసంఖ్య	యజమాని పేరు	మొత్తం పరిధి (ఎకరాలు)
1	కె.ఎస్‌పాళ్యం/ కనగానపల్లి/ శ్రీ సత్యసాయి & రాళ్లఅనంతపురం, గుడ్డం పల్లూరు/ కంబదూరు అనంతపురం	13	తలారి బాలకృష్ణ	3.70
2		13	తలారి రామాంజనేయులు	2.70
		60-2	చపిడి. నాగమణి	5.76
		130	కె.సురేష్	14.60
		3	మాల అంజనప్ప	6.00
		3-A2,3-B1,	మాల లక్ష్మీదేవి	4.65 & 0.50
3		766-3B	కురుబ.రామాంజనేయులు	2.59
4		766-3A	కురుబ.లింగప్ప	2.60
5		765-2	కురుబ.గంగమ్మ	4.77
		766-2B	కురుబ.పోతన్న	2.50
		Total		52.37

ప్రతాప్ పోగులకొండ, న్యాయవాది, 8-2-120/86/9,303,3వ అంతస్తు GK లైమ్ స్పేస్, ఎదురుగా, పార్క్ హయత్, హోటల్ బంజారా హిల్స్, రోడ్ నెం.2, హైదరాబాద్ - 500034, తెలంగాణ.
మొబైల్ నెం.8074532639,9885207575
Email:vm305239@gmail.co, prataplawofficehyd@gmail.com

బ్యాంక్ ఆఫ్ ఇండియా (Bank of India — Relationship beyond banking)
అనంతపురం బ్రాంచి, డి.నెం.12-313, బాలాజీ టవర్స్, గ్రౌండ్ ఫ్లోర్, సుభాష్ రోడ్డు, అనంతపురం, ఎపి-515001, ఫోన్: 08554-249411

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) నిబంధనలతో చదవబడే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

యావన్మంది ప్రజలు మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(లు) లకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ ఆఫ్ ఇండియా (హామీగల రుణదాత)కు తనఖా ఉంచిన/ చార్జ్ చేయబడిన దిగువ పేర్కొన్న స్థిరాస్తులు బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మక / భౌతిక స్వాధీనత చేపట్టినందున **ఋణగ్రహీతలు: శ్రీ నారా మల్లిఖార్జున మరియు మెస్సర్స్ సాయి లక్ష్మి నరసింహ ఏజెన్సీస్ (యజమాని: శ్రీ నారా మల్లిఖార్జున మరియు హామీదారు శ్రీ నారా నవీన్ కుమార్)** నుండి బ్యాంక్ ఆఫ్ ఇండియా, అనంతపురం శాఖ వారికి బాకీ ఉన్న వరుసగా రూ.**10,51,986.00** (అక్షరాల పది లక్షల యాభై ఒక్క వేల తొమ్మిది వందల ఎనభై ఆరు రూపాయలు మాత్రమే) మరియు రూ.**33,97,053.31** (అక్షరాల ముప్పైమూడు లక్షల తొంభై ఏడు వేల యాభై మూడు రూపాయలు మరియు ముప్పై ఒకటి పైసలు మాత్రమే) + నెలవారీ మిగులుతో వర్తించు వడ్డీ మరియు ఖర్చులు, ఛార్జీలు రాబట్టుకొనుట కొరకు **25.11.2024**న "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగానే" మరియు "అక్కడ ఏది ఉంటే అలాగే" ప్రాతిపదికన విక్రయించబడును.

రిజర్వు ధర, ఇఎండి మొత్తం మరియు ఆస్తి వివరాలు దిగువ పేర్కొనబడినవి.

స్థిరాస్తి వివరణ

అనంతపురం యస్.ఆర్.డి. మరియు ఆర్.డి., నారాయణపురం గ్రామపంచాయతీ ఏరియా, పాపంపేట గ్రామ పొలం, సాయి లక్ష్మి కాలనీ, డోర్ నెం.5/5-బి, సర్వే నెం.69 నందు 5.509 సెంట్లు విస్తీర్ణముగల ప్లాట్ నెం.57 ఆస్తికి సంబంధించిన యావదాస్తి. **దీనికి కొలతలు: తూర్పు-పడమర:** 60 అ॥; **ఉత్తరం-దక్షిణం:** 40 అ॥ (అనగా 266.66 చ॥గ॥). **దీనికి హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.61; **పడమర:** రోడ్డు; **ఉత్తరం:** ప్లాట్ నెం.56; **దక్షిణం:** ప్లాట్ నెం.58. ఈ పై హద్దుల మధ్యలోని **266.66** చ॥గ॥ (లేదా) **2400.00** చ॥అ॥ (లేదా) **5.50** సెంట్లు విస్తీర్ణముగల స్థలము మరియు అందులో ప్రతీ ఫ్లోర్ **1801.25** చ॥అ॥ ప్లింత్ ఏరియా కలిగిన గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్ ఆర్‌సిసి భవనము మరియు అందలి అన్ని అనుషంగిక హక్కులతో సహా యావదాస్తి. **07-01-2013** తేదీగల ఒరిజినల్ రిజిస్టర్డ్ దస్తావేజు నెం. **162/2013** ద్వారా శ్రీ నారా మల్లిఖార్జున పేరునగల ఆస్తి. ఆస్తి యొక్క అక్షాంశాలు: అక్షాంశము: 14°41'24.35"N; రేఖాంశము: 77°34'49.74" E.

రిజర్వుధర: రూ.1,02,56,000/- ఇఎండి రిజర్వుధర యొక్క 10% అనగా : రూ.10,25,600/-

ఇ-వేలం తేదీ & సమయం: 25.11.2024 న ఉ॥ 10.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు
(ప్రతి 10 నిమిషాల ఆటో అపరిమిత పొడిగింపుతో)

అధీకృత అధికారి యొక్క ఉత్తమ పరిజ్ఞానం మరియు సమాచారం మేరకు పైన ఉదహరించిన ఆస్తిపై ఎటువంటి తాకట్టు రుణభారాలు లేవు అయితే ఆసక్తిగల బిడ్డర్లు రుణభారాలు, ఆస్తి యొక్క టైటిల్ మరియు వాటిని పరిశీలించుట మరియు సంతృప్తి చెందుటకు సంబంధించి వారు స్వయంగా వ్యక్తిగతంగా విచారణ చేపట్టగలరు. వేలం ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం / బిడ్డింగ్ ద్వారా ఉండును మరియు వెబ్‌సైట్: **https://www.ebkray.in** ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్ ప్రక్రియ" ద్వారా మాత్రమే జరుగును. అమ్మకం యొక్క పూర్తి నియమనిబంధనల కొరకు **https://www.bankofindia.co.in/tenders** లో ఇవ్వబడిన లింక్‌ను దయచేసి పరిశీలించగలరు మరియు ఆసక్తిగల కొనుగోలుదారులు దిగువ సంతకందారుని అతని **మొబైల్ నెం. 08554-249411 మరియు శ్రీ అశోక్ కుమార్ దేవినేని, బ్రాంచి మేనేజర్, అనంతపురం** వారిని వారి **మొబైల్: 7975736482** పై సంప్రదించవచ్చును. ఇ-వేలం తేది & సమయం: **25.11.2024న ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు.** (ప్రతి 10 నిమిషాల ఆటో అపరిమిత పొడిగింపుతో)

రుణగ్రహీతలు/ గ్యారంటార్లకు అమ్మకం ప్రకటన

ప్రియమైన అయ్యా/అమ్మా,

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులో ఏర్పరిచిన రూల్స్ క్రింద ఇట్టి అమ్మకం నోటీసు జారీచేయుటకు మరియు అమ్మకం యొక్క అన్ని అధికారాలు ఉపయోగించుటకు **బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుకు అన్ని హక్కులు కలవు. పైన పేర్కొనబడిన బ్యాంకు ద్వారా మంజూరు చేయబడిన అడ్వాన్సులకు సంబంధించి చెల్లించవలసిన బాకీలు మరియు నెలసరి మిగులుతో వడ్డీ, ఖర్చులు మరియు చార్జీలు మొదలగువాటిని చెల్లించడంలో మీరు విఫలమైనారు. కావున, **60 రోజులలోపు** పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించవలసిందిగా సెక్షన్ 13(2) క్రింద మీకు బ్యాంకు వారు **డిమాండు నోటీసు తేది: 06.07.2017** జారీ చేసారు. 60 రోజులు గడిచిన తర్వాత కూడా మొత్తాన్ని చెల్లించడంలో మీరు విఫలమైనారు. కావున, సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను అధీకృత అధికారి ఉపయోగించుకుంటూ పైన పేర్కొనబడిన షెడ్యూలులో మరింత ప్రత్యేకంగా వివరించిన విధంగా హామీగల ఆస్తులను **15.09.2017 తేదీన** లాంఛనముగా స్వాధీనము మరియు **21.09.2017 తేదీన** భౌతికంగా స్వాధీనము స్వాధీనపరచుకున్నారు. ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా అమ్మకం కొరకు నిర్ధారించిన తేదీలోపు పైన పేర్కొనబడిన విధంగా వాటిని చెల్లించవలసిందిగా మిమ్ములను కోరడం జరుగుచున్నది. విఫలమైన యెడల ఆస్తి విక్రయించబడును మరియు ఒకవేళ ఏదేని బ్యాలెన్స్ ఉంటే వడ్డీ మరియు ఖర్చుతో మీ నుండి రాబట్టుకోవడం జరుగుతుంది. డిమాండు నోటీసుకు స్వాధీనత చేపట్టుటకు, వాల్యుయేషన్ మరియు ఆస్తుల అమ్మకం మొదలగు వాటికి సంబంధించిన అన్ని ఖర్చులను దిగువ సంతకందారుచే రాబట్టబడే అమ్మకం ప్రొసీడింగ్స్ నుండి ముందుగా తగ్గించడం జరుగుతుంది మరియు అమ్మకం ప్రొసీడ్స్ యొక్క బ్యాలెన్స్‌ను పైన పేర్కొనబడిన విధంగా మీ బాకీల నిమిత్తం సర్దుబాటు చేయడం జరుగుతుందని దయచేసి గమనించగలరు. బయానా సొమ్ము ధరావతు సహా నియమనిబంధనల ప్రకారం నిర్వహించబడే వేలంలో పాల్గొనుటకు మీకు స్వేచ్ఛ కలదు.

తేది: 22-10-2024, ప్రదేశం: అనంతపురం — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా



ఏటిలోని చేపలంట..!



పండమేరులో పెద్ద పెద్ద చేపలు కొట్టుకొచ్చాయి. అనంతపురం నగర శివారులు పారే నీటిలో పలువురు వలలు వేసి వాటిని పట్టుకున్నారు. ప్రమాదాన్ని పసిగట్టిన చేపలు.. అమాంతం గాలిలోకి ఎగిరి.. వల నుంచి ఆవలకు దూకి తప్పించుకుపోయాయి. దొరికిన వాటిని దొరికినట్లే కొందరు అక్కడే కాల్చుకుతిన్నారు. మరికొందరు కిలో రూ.100 ప్రకారం అక్కడే విక్రయించారు. కనగానపల్లి చెరువు తెగిపోవడంతో అక్కడి చేపలు వరద నీటిలో కొట్టుకువచ్చాయి.

- అనంతపురం రూరల్, ఆంధ్రజ్యోతి





నంజుకుతిన్నారు!



పెరటికోళ్ల పెంపకం పేరుతో బురిడీ

డ్వాక్రా సంఘాల నుంచి రూ.2.5 కోట్లు వసూలు

వైసీపీ ప్రభుత్వంలో అధికారుల నిర్వాకం

పెరటి కోళ్ల పెంపకం పేరుతో డ్వాక్రా మహిళల నుంచి సేకరించిన రూ.2.5కోట్లు డీఆర్‌డీఏ-వెలుగు అధికారులు కొందరు స్వాహా చేశారు. పెరటికోళ్ల పెంపకం పథకం స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థికంగా భారమైనా అధికారులకు మాత్రం కాసుల వర్షం కురిపించింది. రూ.వెయ్యి విలువ చేసే 11 కోడి పిల్లలను ఓ యూనిట్‌గా పంపిణీ చేసి, రూ.4వేలు వసూలు చేయడంపై మహిళా సంఘాలు అప్పట్లోనే తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. కాంట్రాక్టర్‌కు లబ్ధి కలిగించడానికే బలవంతంగా మహిళలకు కోళ్ల పెంప కం యూనిట్లు అంటగడుతున్నారని, ఇందులో అధికారులు ముడుపుల కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారనే ఆరోపణలు ఆశాఖలోనే వినిపించా యి. వద్దంటున్నా వినకుండా ఉమ్మడి జిల్లాలో పెరటికోళ్ల పెంపకం పేరుతో పాదుపు సంఘాల మహిళలపై రూ.2.5 కోట్ల ఆర్థిక భారం మోపారు.

- అనంతపురం క్లాక్‌టవర్/ఆంధ్రజ్యోతి



ఇవే పెరటి కోళ్లు

ప్రతి మండలంలో వంద యూనిట్ల పంపిణీకి కుట్ర

పెరటికోళ్ల పెంపకం పేరుతో ఉమ్మడి జిల్లాలో 2022-23 సంవత్సరంలో మండలానికి వంద యూనిట్లు చొప్పున 6300యూనిట్లు తీసుకువచ్చారు. ఒక్కో యూనిట్ ధర రూ.4వేలుగా నిర్ణయించారు. ఇందులో మొత్తం 11కోళ్లు ఎంపికైన మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు. 8 పెట్ట కోళ్లు, మూడు పుంజులను ఒక యూనిట్‌గా నిర్ణయించి పంపిణీ చేశారు. అయితే 11 కోళ్లు బహిరంగ మార్కెట్‌లో రూ.1000కు మించి ఉండవని అప్పటి లబ్ధిదారులు పేర్కొన్నారు. అప్పటి ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చి మరింత తక్కువ ధరకు యూనిట్లు ఇవ్వాల్సిన నేపథ్యంలో రెట్టింపు ధరను వసూళు చేయడంతో మహిళా సంఘాల సభ్యులు తిరస్కరించారు.



నాసిరకం పెరటి కోళ్లు

యూనిట్లు పంపిణీ చేయాలని తీవ్ర ఒత్తిడి

పెరటికోళ్ల పెంపకం యూనిట్లు లబ్ధిదారులకు అందజేయకపోయినా, ఇచ్చిన టార్గెట్లు పూర్తి చేయకపోయినా సంబంధిత సిబ్బందిపై ఉన్నతాధికారులు తీవ్ర ఒత్తిడి తెచ్చినట్లు అప్పట్లో ఆశాఖలో గట్టిగానే వినిపించింది. ఈక్రమంలోనే ఆసక్తి లేకపోయిన కూడా బలవంతంగా మహిళలకు పెరటికోళ్ల పెంపకం యూనిట్లు తగలగట్టారు. కోడి పిల్లలు చనిపోతే డబ్బులు తిరిగి ఇస్తామని అధికారులే ప్రకటించారు. అయితే ఇచ్చిన కోడిపిల్లల్లో 90శాతానికి పైగా చనిపోయాయని అధికారులే చెప్పారు. కానీ ఒక్క సంఘానికి కూడా తిరిగి డబ్బులు ఇవ్వలేదు. మరి కోట్లాది రూపాయల సొమ్ము ఎక్కడికి వెళ్లిందనేది సందేహమే. కోళ్ల పెంపకం యూనిట్లు ఇస్తామని ఉమ్మడి జిల్లాలో స్వయం సహాయక మహిళా సంఘాల నుంచి రూ.2.5కోట్లు డబ్బులు వసూలు చేశారు.

అదంతా బోగస్సే



వైసీపీ ప్రభుత్వంలో పెరటికోళ్ల పేరుతో మహిళా సంఘాల నుంచి బలవంతంగా డబ్బులు వసూలు చేశారు. ఒక్కో సంఘం నుంచి యూనిట్‌కు రూ.4వేలు వసూలు చేశారు. అయితే ఇచ్చిన కోడిపిల్లలన్నీ చనిపోయాయి. దీంతో రూ.4వేలు ఆయా సంఘాలకు వృథా అయ్యాయి. అధికారులు మాత్రం డబ్బులు తీసుకుని ఎంజాయ్ చేశారు. చనిపోయిన కోడి పిల్లలకు డబ్బులు వెనక్కు ఇస్తామని చెప్పారు. అయితే ఇప్పటి వరకు ఆ డబ్బులు తిరిగి ఇవ్వలేదు. కోట్లాది రూపాయల డబ్బులు ఎవరు తిన్నట్లు?

- రామసుబ్బులు, జిల్లా సమాఖ్య మాజీ సభ్యురాలు

పూర్తిగా తెలుసుకోవాల్సి ఉంది

పెరటికోళ్ల పథకం అమలుపై అప్పట్లో ఏమి జరిగిందో తెలుసుకోవాల్సి ఉంది. అప్పట్లో గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యుల జీవనోపాధుల పెంపు, పౌష్టికాహారం అందజేయడమే లక్ష్యంగా పెరటికోళ్ల పెంపకం యూనిట్ల పథకాన్ని ప్రభుత్వం తెచ్చింది. ఇందులో ఎంపిక చేసిన మహిళ సంఘాల సభ్యులకు యూనిట్లు అందజేశారు. అయితే ఉమ్మడి జిల్లాలో చేపట్టిన పథకం అమలు తీరు, డబ్బుల వసూళ్లపై పూర్తిగా మాకు తెలియదు. అప్పట్లో ఉన్న అధికారులే ఈ పథకాన్ని చేపట్టారు. బాధితులు ఎవరైన ఉంటే నిధులు ఎలా రికవరీ చేయాలి. ఎవరి నుంచి చేయాలనే అంశాలపై పరిశీలిస్తాం.



- ఈశ్వరయ్య, డీఆర్‌డీఏ-వెలుగు పీడీ

విద్యార్థులను మోసం చేసిన జగన్

■ ఏఐఎస్ఎఫ్ నాయకుల మండిపాటు



ధర్నా నిర్వహిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

అనంతపురం సెంట్రల్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): కళాశాలల ఫీజులను తామే చెల్లిస్తున్నామని గొప్పలు చెప్పిన జగన్మోహన్‌రెడ్డి ఉత్తిత్తి బటన్‌లు నొక్కి విద్యార్థులను మోసం చేశాడని ఏఐఎస్ఎఫ్ నాయకులు మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజుల బకాయిలపై బుధవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెన్నార్‌భవన్ ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హనుమంతరాయుడు, కుళ్లాయిస్వామి మాట్లాడుతూ ఉన్నత విద్యాకోర్సులు అభ్యసించే విద్యార్థులకు ఫీజులు చెల్లించడం ప్రభుత్వ బాధ్యతన్నారు. వారికి విద్యాదీవెన, వసతి దీవెన పేరుతో జగన్‌రెడ్డి ఆయన జేబులోనుంచి ఇస్తున్నట్లు తెగప్రచారం చేసుకున్నారని మండిపడ్డారు. డిగ్రీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ వంటి కోర్సులు అభ్యసించిన విద్యార్థులకు ఐదేళ్లలో రూ.3500కోట్లు రాష్ట్ర వ్యాప్తంగా బకాయిపెట్టి సీఎంగా దిపోయారన్నారు. ఫీజుమొత్తాన్ని ఒకేసారి చెల్లించాల్సి ఉన్నా, నాలుగుసార్లు ఉత్తిత్తి బటన్‌లు నొక్కి మభ్యపెట్టారని మండిపడ్డారు. విద్యార్థులు ఫీజులు కట్టనిదే కళాశాలల యాజమాన్యాలు పరీక్షలు పెట్టమని, సర్టిఫికెట్లు ఇవ్వమని తెగేసి చెబుతున్నాయని వాపోయారు. కూటమి ప్రభుత్వం గత బకాయిలతోపాటు ఈ విద్యాసంవత్సరం మొత్తం ఫీజు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం సాంఘిక సంక్షేమశాఖ డీడీకి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మంజునాథ్, ఉమామహేష్, వంశీ, హరికృష్ణ, నాని, మన్సూర్, ప్రేమ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



మృతి చెందిన అట్టే వెంకటరమణ, పేట నాగేశ్వర్‌రెడ్డి (ఫైల్)

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు రైతుల దుర్మరణం

ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన టిప్పర్

శింగనమల, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పోతురాజు కాల్వ కూతలేరు బ్రిడ్జి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో సోదనపల్లి గ్రామానికి చెందిన రైతులు పేట నాగేశ్వర్‌రెడ్డి(55) అట్టే వెంకట రమణ(52) మృతి చెందారు. శింగనమల పోలీసులు తెలిపిన మేరకు.. సోదనపల్లి గ్రామానికి చెందిన వెంకటరమణ, నాగేశ్వర్‌రెడ్డి మంచి స్నేహి తులు. వెంకటరమణ వేరుశనగ పంటను బుధవారం తొలగించాడు కాయల శాంపిల్‌ను తీసుకుని, స్నేహితుడైన నాగేశ్వర్‌రెడ్డితో కలిసి నాయనపల్లిక్రాస్‌లో ఉండే వేరుశనగ వ్యాపారి దగ్గరికి ద్విచక్రవాహనంపై సాయంత్రం బయల్దేరారు. పోతురాజుకాల్వ కూతలేరు బ్రిడ్జి వద్దకు రాగానే అనంతపురం నుంచి తాడిపత్రి వైపు వెళ్తున్న టిప్పర్ ఢీకొట్టింది. దీంతో రైతులు వెంకటరమణ, నాగేశ్వర్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు వెంకటరమణకు భార్య, కుమారుడు, కుమార్తె నాగేశ్వర్‌రెడ్డికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సంఘటనా స్థలాన్ని సీఐ కౌలుట్లయ్య, ఎస్ఐ శరత్ చంద్ర పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని మృతదేహాలను అనంతపురం ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన టిప్పర్‌ను స్వాధీనం చేసుకున్నారు.

విషాదఛాయలు

ఇద్దరు రైతుల మృతితో సోదనపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలువుకున్నాయి. గ్రామంలో ఏ వ్యవసాయ పనుల్లోనైనా సరే నాగేశ్వర్‌రెడ్డి, వెంకటరమణ ముందుండేవారు. గతంలో ఇద్దరు డ్రిప్పు కంపెనీలో పని చేస్తూ, వ్యవసాయ పనుల్లో కూడా చురుగ్గా ఉండేవారు. రైతులకు అవసరమైన సలహాలు ఇస్తూ చేదోడువాదోడుగా ఉండేవారు. ఇద్దరు రోడ్డు ప్రమాదం మృతి చెందడంతో సంఘటన స్థలానికి గ్రామస్థులు తరలివెళ్లారు. మృతుల కుటుంబసభ్యులు, బంధువుల రోదనలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది.



ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ, ఎస్ఐ

తస్మాత్ జాగ్రత్త !

సబ్‌యూనిట్ ఆఫీసర్లకు అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్



మాట్లాడుతున్న సత్యనారాయణ

అనంతపురం టౌన్, అక్టోబరు23 (ఆంధ్రజ్యోతి): వర్షాల నేపథ్యంలో జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అసిస్టెంట్ జిల్లా మలేరియా ఆఫీసర్ సత్యనారాయణ ఆదేశించారు. జిల్లా కార్యాలయంలో సబ్‌యూనిట్ ఆఫీసర్లతో బుధవారం ఆయన సమావేశం నిర్వహించారు. వర్షాలు కురుస్తుండటంతో చెత్తచెదారం నిల్వ ఉంటే అక్కడ దోమలు పెరిగే అవకాశం ఉందన్నారు. ఈదోమల వల్ల వివిధరకాల జలుబు, దగ్గు, ఒళ్లు నొప్పులు, డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటివ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందన్నారు. అందుకే వర్ష ప్రభావిత ప్రాంతాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మురుగు నీరు నిల్వ లేకుండా చర్యలు చెప్పట్టాలన్నారు. ఈవిషయంలో సబ్‌యూనిట్ ఆఫీసర్ల పాత్రచాలా కీలకమన్నారు. సిబ్బందితో పాటు ఇతరశాఖల అధికారులను సమన్వయం చేసుకొని పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యం వహించినట్లు తేలితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సబ్‌యూనిట్ ఆఫీసర్లు, మలేరియా విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

26న చర్చావేదిక

అనంతపురం కల్చరల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): జిల్లా సాగునీటి వనరుల పరిస్థితులపై ఈనెల 26న ఉదయం 10 గంటలకు స్థానిక ఎన్జీఓ హోంలో చర్చావేదిక నిర్వహించనున్నట్లు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు రాంభూపాల్ బుధవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఈనెల 15 నుంచి 20వ తేదీ వరకు సీపీఎం ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా సీపీఎం బృందం బస్సుయాత్ర చేపట్టిందని తెలిపారు. యాత్రలో బృందం దృష్టికి వచ్చిన అంశాలపై మీడియా ప్రతినిధులు, జిల్లా అభివృద్ధిని కాంక్షించే ముఖ్యులతో చర్చిస్తామన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా ప్రజాప్రతినిధులకు నివేదిక ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

వెబ్‌సైట్‌లో జాబితా

- డీఎంహెచ్ఓ

అనంతపురం టౌన్, అక్టోబరు(ఆంధ్రజ్యోతి): గ్రేడు-3 ఏఎన్ఎంల ఉద్యోగోన్నతుల సీనియార్టీ జాబితా వైద్యశాఖ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు డీఎంహెచ్ఓ డాక్టరు ఈబీ.దేవి బుధవారం ఓప్రకటనలో తెలిపారు. ఈసీనియార్టీ జాబితాపై అభ్యంతరాలు ఉంటే ఈనెల26 లోగా ఆధారాలతో జిల్లా వైద్యశాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఆతర్వాత వచ్చే ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకోమని స్పష్టం చేశారు. అనంతరం సీనియార్టీ జాబితా ప్రకారం గ్రేడు-3 ఏఎన్ఎంలకు ప్రమోషన్లు ఇస్తామని తెలిపారు.

తండ్రిని చంపిన తనయుడు

యాడికి, అక్టోబరు23 (ఆంధ్రజ్యోతి): భూ సమస్యతో కన్న కొడుకే తండ్రిని చంపిన సంఘటన బుధవారం యాడికిలో జరిగింది. పోలీసులు తెలిపిన మేరకు వీరన్నపల్లి గ్రామానికి చెందిన వరలక్ష్మీనారాయణ(50) యాడికిలోని వెంగమనాయుడుకాలనీలో నివాసం ఉంటున్నాడు. ఈయనకు ఇద్దరు భార్యలు. మొదటి భార్య వరలక్ష్మి, కుమారుడు కార్తీక్. కాగా రెండో భార్య రమాదేవికి ఒక కుమారుడు ఉన్నారు. లక్ష్మీనారాయణ ఇద్దరు భార్యలకు దూరంగా ఉంటున్నాడు. ఈయన పేరుతో 5.5ఎకరాల పొలం ఉంది. ఈ పొలం విషయంలో మొదటి భార్య వరలక్ష్మి, కుమారుడు కార్తీక్‌తో గొడవలు ఉన్నాయి. గతంలో వరలక్ష్మి, కార్తీక్‌లపై లక్ష్మీనారాయణ దాడి కూడా చేశాడు. పొలం విషయమై వరలక్ష్మి, కార్తీక్‌లు కోర్టుకు వెళ్లి 3.5ఎకరాలు వారికి చెందేలా ఆర్డర్ తెచ్చుకున్నారు. ఆ తర్వాత కూడా గొడవలు ఆగలేదు. కోర్టు ఉత్తర్వుల మేరకు భూమి దక్కినా తండ్రి జోక్యం చేసుకోవడాన్ని కార్తీక్ జీర్ణించుకోలేకపోయాడు. ఈక్రమంలోనే బుధవారం మధ్యాహ్నం యాడికిలోని కుంటవీధిలో ఒంటరిగా వెళుతున్న లక్ష్మీనారాయణపై కార్తీక్ రాళ్లతో దాడి చేసి హతమార్చాడు. అటు వైపు వెళుతున్న వారు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా ప్రదేశానికి చేరుకున్న సీఐ ఈరన్న, సిబ్బంది హత్యపై విచారణ చేపట్టారు. తండ్రిని హత్య చేసిన కార్తీక్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. మృతుడి రెండో భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ ఈరన్న తెలిపారు. లక్ష్మీనారాయణ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాడిపత్రికి తరలించారు.



పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయిన కార్తీక్

హత్య చేసి.. నిర్భయంగా..

తండ్రిని చంపిన అనంతరం కార్తీక్ నిర్భయంగా పోలీస్‌స్టేషన్‌కు బయల్దేరాడు. దారి మధ్యలో రక్తపు మరకలు గమనించిన వారు ప్రశ్నించగా కుంటలో ఒక మనిషిని చంపినా పోలీస్‌స్టేషన్ వద్దకు పోతున్నా అంటూ సమాధానం ఇచ్చినట్లు చర్చ జరుగుతోంది. పోలీస్‌స్టేషన్‌లో తండ్రి పేరు చెప్పడానికి కూడా కార్తీక్ ఇష్టపడలేదంటే అతడు తండ్రిపై ఎంతగా ద్వేషం పెంచుకున్నాడో అర్థం చేసుకోవచ్చు.

జిల్లాలో 190 చెరువుల్లోకి నీరు

పొంగి పొర్లుతున్న 63చెరువులు

అనంతపురం క్లాక్‌టవర్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో జిల్లాలోని చెరువులకు జలకళ వచ్చింది. జిల్లా వ్యాప్తంగా 301 చెరువులు ఉండగా...ఇందులో 190 చెరువుల్లోకి వర్షం నీరు చే రింది. 63చెరువులు పొంగిపొర్లుతున్నాయి. 17చెరువులు 75శాతం, 35చెరువులు 50శాతం, 75చెరువుల్లో 25శాతం నీటితో ఉన్నాయి. రాయదుర్గం మండలంలో 15చెరువులు, బొమ్మనహాళ్ 2, డి.హీరేహాళ్ 4, కణేకల్లు 5, గుమ్మఘట్ట 13మొత్తం 39చెరువులు వర్షం నీటితో నిండాయి. రాప్తాడు నియోజకవర్గంలో అనంతపురం రూరల్ 5 చెరువులు, ఆత్మకూరు 9, రాప్తాడు 15చెరువుల్లోకి మొత్తం 29చెరువుల్లోకి నీరు చేరింది. గుత్తి 23, గుంతకల్లు 7, పామిడి 10చెరువుల్లోకి నీరు వచ్చింది. వజ్రకరూరు 8, విడపనకల్లు 2, ఉరవకొండ 8, కూడేరు 6, బెళుగుప్ప 8చెరువులు నీటితో నిండాయి. కుందుర్పి 1, శెట్టూరు 4, కంబదూరు 4, కళ్యాణదుర్గం 5, బ్రహ్మసముద్రం 12 మొత్తం 26చెరువులకు జలకళ వచ్చింది. పెద్దవడుగూరు 5, తాడిపత్రి 4, యాడికి 4 మొత్తంగా 13చెరువులకు నీరు చేరింది. శింగనమల 2, గార్లదిన్నె 1, పుట్లూరు 1, బుక్కరాయసముద్రం 1, నార్పల 3, యల్లనూరు 1 చెరువు వర్షం నీటితో ఉన్నాయి. జిల్లా వ్యాప్తం గా 190చెరువుల్లో 0.765టీఎంసీల నీరు నిల్వ ఉంది.



నిండుకుండలా బండమీదపల్లి చెరువు

ఎప్పట్లానే..!

రైతును ముంచిన వేరుశనగ



గుత్తిలో వర్షానికి పడిసిముద్దయిన వేరుశనగక కట్టె

● దిగుబడి రావడం కష్టమే



ఈ ఏడాది ఖరీఫ్‌లో వానలు బాగా వస్తాయన్న ఆశతో ఐదు ఎకరాల్లో వేరుశనగ పంట సాగు చేశా. విత్తనం నుంచి పంట సాగు సాగు కోసం రూ.3లక్షల దాకా పెట్టుబడి పెట్టా. పంట సాగు చేసిన తర్వాత ఊడలు దిగే సమయం, పిందె ఊరే సమయంలో వానలు పడలేదు. దాంతో పంట దిగుబడి రాలేదు. పంట దిగుబడి లేకపోవడంతో మరింత అప్పుల పాలయ్యా. ప్రభుత్వం పంటనష్టపరిహారం అందించి ఆదుకోవాలి.

- అనిల్ కూమార్, రైతు, పెద్ద మట్లగొంది, శింగనమల మండలం

అనంతపురం అర్బన్/శింగనమల అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): ఎప్పట్లానే ఈ ఏడాది కూడా వేరుశనగ రైతుకు నష్టాలు తప్పడం లేదు. ఈ ఏడాది ఖరీఫ్‌లో సాగు చేసిన వేరుశనగ పంట వర్షాభావంతో దెబ్బతింది. పంట కీలక సమయం పూత దశ, ఊడలు దిగే దశ, పిందెలు ఊరే సమయాల్లో వర్షం రాకపోవడంతో వేరుశనగ పంట దిగుబడి పూర్తిగా తగ్గింది. సెప్టెంబరు మాసంలో వేరుశనగ పంట ఊడలు దిగే సమయానికి ముందు వర్షం వచ్చి ఉంటే మంచి దిగుబడులు వచ్చేవని రైతులు చెబుతున్నారు. దిగుబడి లేకపోవడంతో కొన్ని ప్రాంతాల్లో రైతులు ఇప్పటికే పంటను దున్నేశారు. మరి కొన్ని చోట్ల అరకొర దిగుబడి రాగా, పంట కోత కోసిన తర్వాత వచ్చిన భారీ వర్షాలకు అది కూడా పాడైపోయింది. వర్షానికి తడిసిన వేరుశనగ కట్టె పశుగ్రాసానికి కూడా పనికిరాకుండా కుళ్లిపోయింది. కనీసం పెట్టుబడులు, కూలీలు ఖర్చులు కూడా రావడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



తొలగించిన వేరుశనగ పంట

అరకొర దిగుబడి

ఈ ఏడాది ఖరీఫ్‌లో జిల్లా వ్యాప్తంగా 7.9 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేశారు. ఇందులో 1.11 లక్షల ఎకరాల్లో వేరుశనగ సాగైంది. ఇందులో ఇప్పటి దాకా 30 శాతం పంట కోత పూర్తయ్యింది. వచ్చే నెల రెండో వారానికి పంట కోతలు మొత్తం పూర్తికానున్నాయి. వేరుశనగ పంట సాగు కోసం ఎకరాకు రూ.30వేలకు పైగా పెట్టుబడి పెట్టారు. పంట కీలక దశల్లో వర్షం పడి ఉంటే ఎకరాకు 15 నుంచి 20 బస్తాల వరకు దిగుబడి వచ్చేది. అయితే వర్షాభావం వల్ల ఎకరాకు 3 నుంచి 5 బస్తాల (ఒక బస్తా 42 కేజీలు) వరకు దిగుబడి వస్తోందని రైతులు చెబుతున్నారు. పలు ప్రాంతాల్లో చెట్టుకు నాలుగైదు కాయలే ఉన్నాయి. జిల్లాలో వేరుశనగ పంట కోతల ప్రయోగాలు కొనసాగుతున్నాయి. తాజాగా వర్షాలు రావడంతో పంట కోత ప్రయోగాలు నిలిపివేశారు. వర్షం ఆగిపోగానే తిరిగి పంట కోత ప్రయోగాలు కొనసాగనున్నాయి.

మొత్తం లొట్టలే



మాకున్న మూడెకరాల భూమితో పాటు మరో ఐదెకరాలు కౌలుకు తీసుకుని వేరుశనగ పంట సాగు చేశాం. పంట సాగు కోసం కోసం రూ.4లక్షలకుపైగా పెట్టుబడి వచ్చింది. వానలు సరిగా రాకపోవడంతో దిగుబడి రాలేదు. చెట్టుకు నాలుగైదు కాయలే ఉన్నాయి. అవి కూడా ఎక్కువ శాతం లొట్టలే. త్వరలోనే పంట కోత కోయాలి. ఎకరాకు 1 బస్తా నుంచి 2 బస్తాలు దిగుబడి కూడా వస్తుందో..? రాదో తెలియడం లేదు. ఈ సారి అప్పులు చేసి పంట వేశాం. అప్పులు ఎలా తీర్చాలో అర్థం కావడం లేదు.

- కళావతి, కౌలు రైతు, చిన్న మట్లగొంది, శింగనమల మండలం

ఎకరాకు 3 నుంచి 5 బస్తాలే దిగుబడి

పెట్టుబడి కూడా దక్కని దుస్థితి

ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు

●వ్యాపారులు కొనడం లేదు



నేను 4 ఎకరాల్లో వేరుశనగ పంట సాగు చేశా. ఎకరాకు 3 బస్తాల చొప్పున దిగుబడి వచ్చింది. వర్షం పడక ముందే పంట కోత కోసి పొలంలోనే ఉంచుకున్నా. వేరుశనగ కాయల నాణ్యంగా (ఔటన్) లేవని వ్యాపారులు ఎవరూ పంటను కొనేందుకు రావడం లేదు. వేరుశనగ కాయలు అమ్మితే కనీసం కూలీల ఖర్చులు కూడా వస్తాయో రావో అనుమానమే. పెట్టుబడుల కోసం రూ.3 లక్షలు ఖర్చు చేశా. అప్పులు చేసి పంట పెట్టా. అప్పులు ఎలా తీర్చాలో తెలియడం లేదు. ప్రభుత్వమే గిట్టుబాటు ధరకు పంటను కొనుగోలు చేయాలి.

- ఆదినారాయణ, రైతు, చిన్న మట్లగొంది, శింగనమల మండలం



ఆరబోసిన వేరుశనగ కాయలు

న్యూస్‌బాక్స్

పద్మావతి ప్యానల్‌దే విజయం

- ముగిసిన ఏపీ నర్సుల సంఘం జిల్లా ఎన్నికలు

అనంతపురం టౌన్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): ఏపీ ప్రభుత్వ నర్సుల సంఘం జిల్లా ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా కొనసాగాయి. గతంలో కేవలం కొందరు సీనియర్లు చెప్పిన వారికే కమిటీలో స్థానం కల్పించి ఏకగ్రీవంగా ప్రకటించేవారు. దీనిపై గత వైసీపీ ప్రభుత్వంలో వివాదం తలెత్తడంతో నాలుగేళ్లుగా ఎన్నికలు నిలిచిపోయాయి. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ నర్సుల సంఘం ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. దీంతో జిల్లా నర్సుల సంఘం ఎన్నికలు ఈనెల 16 నుంచి జిల్లాలో మొదలయ్యాయి. ఎన్నికల అధికారిగా కోఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ చంద్రశేఖర్ వ్యవహరించారు. జిల్లాకేంద్రంలోని ఐఎంఏహాల్‌లో బుధవారం ఎన్నికలు నిర్వహించారు. పోలీస్ బందోబస్తు మధ్య ఈఎన్నికలు కొనసాగాయి. మొత్తం 246మంది ఓటర్లుగా నమోదైన నర్సులు 212మంది హాజరై ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటలవరకు ఎన్నికలు నిర్వహించారు. ఆతర్వాత పోలైన ఓట్లను రాత్రి 7-30గంటల వరకు లెక్కించారు. ఈలెక్కింపులో ఆర్‌బీ పద్మావతి ప్యానల్ అభ్యర్థులే విజయం సాధించారు.

నర్సుల సంఘం జిల్లా కమిటీ ఇదే...

కౌంటింగ్ అనంతరం విజేతలను ఎన్నికల అధికారి చంద్రశేఖర్ ప్రకటించారు. ఆయన వెల్లడించిన మేరకు ఏపీ నర్సుల సంఘం జిల్లా అధ్యక్షురాలుగా ఆర్‌బీ పద్మావతిదేవి, ఉపాధ్యక్షురాలిగా బీ.ఈ భానులత, సెక్రెటరీగా పుష్పాల లతా, కోశాధికారిగా సంధ్యాఅరుణ, ఈసీమెంబర్లుగా బీసీ నారాయణస్వామి, వె.శ్రీదేవి, జీ.ఆదిత్యాదేవి, సీ.నాగమణి, కే.అరుణ విజయం సాధించారు. ఏపీ ఎన్‌జీఓ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాధవ్, జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖరరెడ్డి, ప్రధానకార్యదర్శి చంద్రమోహన్, నగరకమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌బాబు నూతన కమిటీ సభ్యులను అభినందించారు.

టమోటా కిలో రూ.40

అనంతపురం రూరల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): స్థానిక కక్కలపల్లి టమోటా మార్కెట్‌లో కిలో టమోటా గరిష్ఠంగా రూ.40తో అమ్ముడుపోయినట్లు రాప్తాడు మార్కెట్ యార్డు కార్యదర్శి రాంప్రసాద్ తెలిపారు. మార్కెట్‌కు బుధవారం 1050 టన్నుల టమోటా దిగుబడులు వచ్చాయన్నారు. కిలో సరాసరి ధర రూ.30, కనిష్ఠ ధర రూ.17పలికినట్లు ఆయన తెలిపారు.

జీడిపల్లి రిజర్వాయర్‌లో నీటి నిల్వ 1.681 టీఎంసీలు

బెళుగుప్ప, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని జీడిపల్లి రిజర్వాయరులో నీటి నిల్వ 1.681 టీఎంసీలు ఉన్నట్లు బుధవారం హంద్రీనీవా అధికారులు తెలిపారు. ప్రస్తుతం రిజర్వాయరులో ఇన్‌ఫ్లో 1239 క్యూసెక్కులు వుండగా ఔట్‌ఫ్లో హెచ్ఎన్ఎస్ఎస్ ఫేజ్-2కు 1047 క్యూసెక్కులు వెళుతున్నట్లు తెలిపారు.

25 నుంచి పశుగణన సర్వే

అనంతపురం అర్బన్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఈ నెల 25 నుంచి 21వ భారత పశుగణన సర్వేని ప్రారంభిస్తామని పశుసంవర్థక శాఖ జేడీ వెంకటస్వామి తెలిపారు. సెప్టెంబరు 1 నుంచి సర్వే చేయాలని నిర్ణయించినా, సాంకేతిక కారణాలతో వాయిదా పడిందని తెలిపారు. ఈ నెల 25 నుంచి నాలుగు నెలలపాటు సర్వే కొనసాగుతుందని అన్నారు. సర్వే కోసం జిల్లా వ్యాప్తంగా 189 మంది ఎన్యుమరేటర్లు, 53 మంది సూపర్‌వైజర్లను నియమించామని తెలిపారు. సర్వే వివరాలను సిబ్బంది యాప్‌లో అప్‌లోడ్ చేస్తారని అన్నారు. సర్వే సిబ్బందికి కిట్లు అందజేశామని తెలిపారు.

రూ.1.20 కోట్లు ఏటిపాలు..!



వరద ఉధృతికి కొట్టుకుపోయిన కల్వర్టు

బొమ్మనహాళ్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): వైసీపీ నాయకుల కాసుల కక్కుర్తితో గ్రామీణ ప్రజలు మరోమారు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. వేదవతి హగరి నది వరద నీటిలో కళ్లదేవనహళ్లి - బండూరు నడుమ కల్వర్టు బుధవారం కొట్టుకుపోయింది. రోడ్డు మొత్తం గుంతలమయమైంది. బొమ్మనహాళ్ మండలంలోని కళ్లదేవనహళి-బండూరు మార్గంలో గోవిందవాడ, దర్గాహోన్నూరు, బొల్లనగుడ్డం, కళ్లహోళ, తార్కాపురం గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తారు. బండూరు, బొమ్మనహాళ్, ఉద్దేహాళ్ తదితర గ్రామాల ప్రజలు ఉరవకొండ, గుంతకల్లుకు ఈ మార్గంలోనే ప్రయాణిస్తారు. 2022లో వేదవతి వరద నీటిలో ఇదే కల్వర్టు కొట్టుకుపోయింది. వైసీపీ ప్రభుత్వం రోడ్డు మరమ్మతు, కల్వర్టు నిర్మాణానికి రూ.1.20 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో కాంట్రాక్టరు బీటీ రోడ్డు, కల్వర్టును నాసిరకంగా నిర్మించారు. ఐదు పెద్ద పైపులు వేసి.. దానిపై గ్రావెల్ పరిచి పని ముగించారు. దీంతో గత ఏడాదే కల్వర్టు దెబ్బతింది. తాజాగా భారీగా వరద నీరు ప్రవహించడంతో కల్వర్టు మొత్తం కొట్టుకుపోయింది. మండల కేంద్రానికి రావాలనుకుంటే పలు గ్రామాల ప్రజలు 20 కి.మీ. చుట్టేసుకుని రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ పనులను తిరిగి చేపట్టాలంటే భారీగా ఖర్చు అవుతుంది.

మళ్లీ ఇక్కడే..!



వైసీపీ హయాంలో ఒక పోలీస్‌స్టేషన్‌లో

కూటమి ప్రభుత్వంలో పక్క స్టేషన్లకు...

ఇక్కడిక్కడే తిరుగుతున్న పోలీసు అధికారులు

నగరంలో 13మంది ఎస్‌ఐల్లో 8 మంది ర్యాంకర్లే

జిల్లాకేంద్రంలో నలుగురు లక్కీ ఎస్‌ఐలు

అనంతపురం క్రైం, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): పార్టీ ఏదైనా పరపతి మాదే అన్న చందంగా కొందరు పోలీసు అధికారులు నిరూపించుకుంటున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా ఆయా పార్టీల ప్రజాప్రతినిధులతో సన్నిహితంగా మెలుగుతూ తమకు అనుకూలమైన పోలీస్‌స్టేషన్లకు పోస్టింగ్ వేయించుకుంటున్నారు. అనంతపురంలోని నాలుగు పోలీస్‌స్టేషన్లు, రూరల్ పోలీస్‌స్టేషన్, ఇటుకలపల్లి పోలీస్‌స్టేషన్లకు కొందరు పోలీస్ అధికారులు బాగా అలవాటుపడిపోయారు. వైసీపీ హయాంలో కొందరు సీఐలు పక్క పక్క స్టేషన్లకే కుర్చీలు మార్చుకుంటూ వెళ్లారు. విజయభాస్కర్ గౌడ్ టీడీపీ నుంచి వైసీపీ ప్రభుత్వం దాకా దాదాపు ఆరేళ్లలో వన్‌టౌన్, ఇటుకలపల్లి, అనంతపురం రూరల్ స్టేషన్లలోనే పని చేశారు. మరో సీఐ జాకీర్ హుస్సేన్ టూటౌన్ నుంచి ఫోర్త్‌టౌన్‌కు వచ్చారు. చివర్లో కీలకమైన ఎస్బీలో పనిచేశారు. సీఐ కత్తి శ్రీనివాసులు ఫోర్త్‌టౌన్ నుంచి త్రీటౌన్‌కు మారారు. ఇప్పుడు నగరంలో ఓ నలుగురు ఎస్‌ఐల గురించి విపరీతమైన చర్చ నడుస్తోంది. లక్కీ చాన్సంటే వాళ్లదేనంటున్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఒకే పోలీస్‌స్టేషన్‌లో పనిచేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో పక్క పక్క స్టేషన్లకు వచ్చేశారు.

ఆ నలుగురు

టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఓ నలుగురు ఎస్‌ఐ అటూ ఇటూ ఒకే సారి పనిచేశారు. వారిలో ఇద్దరు రెగ్యులర్ ఎస్‌ఐలు కాగా మరో ఇద్దరు ర్యాంకర్లు. వైసీపీ ప్రభుత్వంలో ఆ పోలీస్‌స్టేషన్‌లో రెండున్నరేళ్లకు పైగా పనిచేశారు. ఆ పోస్టింగుల్లోకి రావడానికి అప్పటి వైసీపీ ప్రజాప్రతినిధులు, నేతల సాయం తీసుకున్నట్లు సమాచారం. ఈ నలుగురూ నగరంలోనే నివాసం ఉంటున్నారు. ఎన్నికల ముందు నిబంధనల మేరకు మరో ప్రాంతాలకు బదిలీ అయ్యారు. కూటమి పార్టీలు అధికారంలోకి రాగానే వారిలో ఇద్దరు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు, మరో ఇద్దరు ఫోర్త్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు నియమితులయ్యారు. వీరంతా ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి నేతల ఆశీస్సులతోనే ఆయా పోలీస్‌స్టేషన్లలో ఆశీనులైనట్లు తెలుస్తోంది. గతంలో పనిచేసిన ఈ నలుగురినే మళ్లీ కేటాయించడంపై విమర్శలు వ్యక్తమవుతు న్నాయి. మరో ఎస్‌ఐ తాను గతంలో పనిచేసిన పోలీస్‌స్టేషన్‌కే మళ్లీ రావడంపైనా చర్చ జరుగుతోంది.

సమర్థతపై సందేహాలు..!

జిల్లా కేంద్రమైన అనంతపురంలో నాలుగు పోలీస్‌స్టేషన్లు, అనంతపురం రూరల్ పోలీస్‌స్టేషన్ ఉంది. వీటన్నింటి పరిధిలో 13మంది ఎస్‌ఐలుండగా వారిలో 8మంది ఎస్‌ఐలు ర్యాంకర్లు కావడం గమనార్హం. వన్‌టౌన్‌లో ఇద్దరు ర్యాంకర్లు, ఒక రెగ్యులర్, టూటౌన్‌లో ఒకరు రెగ్యులర్, ఇంకొకరు ర్యాంకర్, త్రీటౌన్‌లో ఒకరు రెగ్యులర్, మరొకరు ర్యాంకర్, ఇక నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో నలుగురుండగా అందులో ముగ్గురు ర్యాంకర్లు, ఒకరు రెగ్యులర్ ఉన్నారు. రూరల్‌లో ఒకరు రెగ్యులర్, మరొకరు ర్యాంకర్. జిల్లా కేంద్రంలో మట్కా, పేకాటలతో పాటు అసాంఘిక వ్యవహారాలు ఎక్కువగానే జరుగుతున్నట్లు సమాచారం. హత్యలు, మిస్సింగ్‌లు, గొడవలు, వంటి వాటివి సాధారణంగా జరుగుతూనే ఉన్నాయి. ఈ కేసులు ఛేదింపు, నేరాల నియంత్రణలో ఏ ఎస్‌ఐ ఎంత సమర్థుడు ఆ పరిధిని పర్యవేక్షించే సీఐలకే తెలియాలి. తాజాగా వన్‌టౌన్ సీఐ కొన్ని గొడవలు తదితర వాటిపై దృష్టి పెట్టాలని ఆదేశిస్తే...ఓ ఎస్‌ఐ 'ఈయనొకడు.! ఊరికే తలతింటుంటారు. ఏం జరుగుతోందని చూడాలి' అని గొణుగుతుంటారట. ఇంకొందరు ఎస్‌ఐల పనితీరు అలాగే ఉందని సమాచారం. వీరిలో ఎవరెవరు సమర్థవంతమైన ఎస్‌ఐలో వారి సీఐలకే తెలియాలి.

నవమాసాలు మోసి,
పేగును తుంచి, దేహాన్ని పంచావే..
ఎందుకు...?
కన్నులైనా తెరవక ముందే కనుమరుగయ్యేందుకా

లాలపోసి, దిష్టి తీసి
నా పుత్తడి బొమ్మ అంటూ పొంగిపోయావే
పురిటి నొప్పులైనా పోకముందే కాటికేగడానికా

జోలపాడుతూ నిదురపుచ్చితే
సాయంత్రం స్నానానికి లేపుతావనుకున్నా
అదే చివరి పాట అవుతుందని నాకేం తెలుసు
తెలిసుంటే నా ఏడుపుతోనైనా నిన్ను ఆపేదాన్ని

నీ చేతి స్పర్శ తప్ప
అన్యుల లాలన తెలియదే
నీ చనుబాల తీపి తప్ప
వేరే రుచి తెలియదే
ఎందుకమ్మా నాకు జీవిత కాల శిక్ష విధించావ్
నీవు లేని లోకంలో ఎలా బతకాలి ?
ఏ బొమ్మలో అమ్మను చూసుకోవాలి ?
ఒక్కసారి బతికి రావమ్మా..!

అమ్మా..! ఎందుకిలా చేశావ్ ?



ఆత్మహత్య చేసుకున్న రేవతి (ఫైల్)

కళ్యాణదుర్గం రూరల్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): పట్టణంలో బుధవారం సాయంత్రం ఓ బాలింత ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తమిళనాడు మధురై జిల్లాకు చెందిన మురళి, రేవతి (24) రెండు సంవత్సరాల కిందట కళ్యాణదుర్గం పట్టణానికి పొట్టకూటి కోసం వలస వచ్చారు. పట్టణంలోని దొడఘట్ట రోడ్డులో ఉన్న మార్కెట్ యార్డు సమీపంలో అద్దెకు ఇల్లు తీసుకుని చక్కిలాలు, నిప్పట్లు విక్రయించి జీవనం సాగిస్తున్నారు. 40 రోజుల కిందట రేవతి కుమార్తెను ప్రసవించింది. అయితే ఏమి జరిగిందో ఏమో తెలియదు కానీ బుధవారం సాయంత్రం ఇంట్లో భర్తలేని సమయంలో రేవతి ఉరి వేసుకుంది. బయటికి వెళ్లిన భర్త ఇంటికి వచ్చి చూడగా ఫ్యాన్‌కు వేసుకున్న ఉరికి వేలాడుతున్న రేవతి కనిపించింది. దీంతో అతడు చుట్టుపక్కల వారి సాయంతో రేవతిని ప్రభుత్వాస్పత్రికి తరలించాడు. పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతురాలి రెండేళ్ల కుమారుడు కుమారుడు ధీరేంద్రన్, 40 రోజుల పాప ప్రేయాందిక ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా తల్లపాల కోసం పసిబిడ్డ ఏడ్వడం చూపరులను కలిచివేసింది.



గుక్కపట్టి ఏడుస్తున్న పసికందు ప్రేయాందిక

క్రీడలలో పాల్గొనడమే గొప్ప విజయం

హిందూపురం డీఎస్పీ మహేష్

ముగిసిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు

చిత్తూరు బాలుర, గుంటూరు బాలికల జట్ల విజయం

హిందూపురం, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): క్రీడల్లో గెలుపోటములు సహజమని, పోటీలలో పాల్గొనడమే గొప్ప విజయమని డీఎస్పీ మహేష్ అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని ముద్దిరెడ్డిపల్లిలో 68వ రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ అండర్-17 బాలబాలికల వాలీబాల్ టోర్నమెంట్ జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 600 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. బుధవారం జరిగిన బాలుర ఫైనల్స్‌లో చిత్తూరు జట్టు విజయం సాధించింది. గుంటూరు జట్టు రన్నరప్‌గా నిలిచింది. విశాఖపట్నం జట్టు మూడో స్థానంలో నిలిచింది. బాలికల విభాగంలో గుంటూరు జట్టు విజేతగా నిలిచింది. చిత్తూరు జట్టు రెండో స్థానంలో, అనంతపురం జట్టు మూడో స్థానంలో నిలిచాయి. విజేతలకు అతిథులు బహుమతులను అందజేశారు. టోర్నీలో పాల్గొన్న క్రీడాకారుల నుంచి 12 మంది బాలురు, 12 మంది బాలికలను జాతీయ పోటీలకు ఎంపిక చేశారు. వీరు నవంబరు 6 నుంచి 10 వరకు ఉత్తర ప్రదేశ్‌లో జరిగే పోటీల్లో రాష్ట్రం తరఫున పోటీలలో పాల్గొంటారు. ముగింపు కార్యక్రమంలో వాలీబాల్ అసోసియేషన్ నాయకులు మురాజీయాదవ్, ఎంఈఓ గంగప్ప, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు శివకుమార్, వాలీబాల్ క్రీడా పోటీల రాష్ట్ర అబ్జర్వర్ రమణరావు పాల్గొన్నారు.



బాలుర విభాగంలో విజేతగా నిలిచిన చిత్తూరు జట్టు

అప్పు పేరుతో మోసం చేస్తారా?

రైతు దంపతుల ఆగ్రహం

అప్పు చేయకపోయినా చేసినట్లు చూపి తీర్చమంటున్నారని ఆవేదన

బెళుగుప్ప, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): ఎంతో నమ్మకంతో మండలంలోని శివసాయిరామ్ వేర్‌హౌస్‌లో పప్పుశనగలు నిల్వ ఉంచితే మోసం చేస్తారా అని తగ్గుపర్తికి చెందిన రైతు దంపతులు నారా నరసమ్మ, కృష్ణమనాయుడు బుధవారం యజమానితో వాగ్వాదానికి దిగారు. ఈ గోడౌన్‌లో 16 నెలల కిందట 200 క్వింటాళ్ల పప్పుశనగ నిల్వ ఉంచారు. ప్రస్తుతం పప్పుశనగ విత్తుకోవాలని, నిల్వ ఉంచిన తమ పప్పుశనగ ఇవ్వాలని యజమానిని కోరారు. అయితే మీపేరుతో బ్యాంకులో శనగలపై తీసుకున్న అప్పు ఉంది. అది కట్టాలని యజమాని తెలిపాడు. దీంతో నరసమ్మ మేము ఎక్కడా అప్పు తీసుకోలేదని , మోసంతో నా భర్తతో చెక్కుపై సంతకాలు చేయించుకుని డబ్బు ఇవ్వకుండా రూ.5 లక్షలు అప్పు ఉందని చెబుతారా అని ఆగ్రహం వ్యక్తం చేసింది. నమ్మినందుకు ఇంత అన్యాయం చేస్తారా అంటూ కన్నీటిపర్యంతమైంది. అయినా రెండు రోజుల కిందట బ్యాంకులో రూ. ఐదు లక్షలు చెల్లించి వచ్చాము. ఇప్పుడైనా మా సరుకు ఇవ్వాలని అడుగగా వ్యక్తిగతంగా తీసుకున్న రూ. రెండు లక్షలు కూడా చెల్లిస్తే మీ సరుకు ఇస్తామని మొండికేశారు. తీసుకోని అప్పును మాపై మోపారు. పంట సాగు చేసుకోవాలి ఇప్పటికిప్పుడే పాత బకాయిలు చెల్లించాలని అడుగుతున్నారు ఇదేమిటని వాపోయారు. గ్రామస్థులు ఇద్దరికి సర్దిచెప్పడంతో నిల్వ ఉంచిన పప్పుశనగ ఇవ్వడానికి యజమాని అంగీకరించారు.

బ్యాంకుల్లో అప్పు తీసుకోలేదు: మహిళా రైతు నరసమ్మ

మేము బ్యాంకులో అప్పు తీసుకోలేదు. చెక్కుపై సంతకాలు చేయించుకుని మోసం చేస్తున్నారు. గతంలో ఐపీ పెట్టిన విక్రమ్ పేరు చెబుతూ మోసపుచ్చుతున్నారు. దేవుడిపై ప్రమాణం చేస్తాను మేము ఏ అప్పు తీసుకోలేదు.



బ్యాంకు సిబ్బందితో వాగ్వాదం చేస్తున్న బాధితులు

బెదిరించడంతోనే.: యజమాని రాందాసు

నరసమ్మ భర్త నేరుగా బ్యాంకుకి వచ్చి సంతకాలు చేసి అప్పు తీసుకున్నాడు. మోసపుచ్చారనడం అవాస్తవం. చెక్కులను పరిశీలిస్తే తెలుస్తుంది. మా అప్పు కట్టాలని కోరగా ఇతర ప్రాంతాలకు చెందిన వారిని పిలిపించి బెదిరించడంతోనే నమ్మకం లేక బకాయిలు పూర్తిగా చెల్లించాలని తెలిపాం.

ఒక్కొక్కరు రూ.5 వేలు..! కప్పం కడితేనే డీలర్‌షిప్

పుట్లూరు మండలంలో దందా

ఓ అధికారి.. టీడీపీ నాయకుడి బరితెగింపు

పుట్లూరు, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): రేషన్ దుకాణాలను దక్కించుకున్న తమ్ముళ్లు అధికారులకు కప్పం కట్టాల్సి వస్తోంది. సొంత పార్టీ నాయకుడే దగ్గరుండి మరీ ఈ వసూళ్లను ప్రోత్సహిస్తున్నారు. దీంతో తమ్ముళ్లు దిక్కుతోచనిస్థితిని ఎదుర్కొంటున్నారు. పుట్లూరు మండలంలో జరుగుతున్న ఈ వ్యవహారం హాట్ టాపిక్ అయింది. కాస్తో కూస్తో డబ్బులున్నవారు అడిగినంత సొమ్ము ఇస్తున్నారు. ఆర్థికంగా అంతంతమాత్రంగానే ఉన్నవారు డబ్బులు ఇవ్వకపోవడంతో 'జాబితాలో పేరు ఉంచాలా..? తీసెయ్యమంటారా..?' అని బెదిరించేదాకా వెళ్లారు. వైసీపీ హయాంలో అన్నిశాఖల్లో అవినీతి రాజ్యమేలిందన్న అభిప్రాయం ప్రజల్లో ఉంది. కూటమి అధికారంలోకి రావడంతో పరిస్థితులు మారుతాయని భావించారు. కానీ పార్టీ అధికారంలో ఉన్నా.. టీడీపీ నాయకులే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొంతమంది అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడమే దీనికి కారణం. ఒక్కో డీలర్ రూ.5 వేలు ఇవ్వాల్సిందేనని ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారు. ఓ టీడీపీ నాయకుడు వారికి అండగా ఉంటూ.. అక్రమ వసూళ్లకు తెరలేపాడు. నూతన రేషన్‌షాపులు వచ్చిన ప్రతి ఒక్కరూ తహసీల్దారు కార్యాలయ ఖర్చులకు ఇవ్వాలని హుకుం జారీ చేస్తున్నాడు. డబ్బులు ఇవ్వనివారికి డీలర్‌షిప్ అప్పగించడం లేదు. ఎమ్మెల్యే కార్యాలయం నుంచి ఇంకా జాబితా రాలేదని తిప్పి పంపుతున్నారని బాధితులు వాపోతున్నారు.



తహసీల్దార్ కార్యాలయం



ఇష్టారాజ్యం

కూటమి ప్రభుత్వం వచ్చాక పుట్లూరు తహసీల్దారు కార్యాలయంలో కొందరు అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. డీలర్‌షిప్ దక్కించుకున్న నాయకులలో కొత్తవారు ఎక్కువగా ఉన్నారు. దీంతో టీడీపీ నాయకుడు, ఓ అధికారి నేరుగా వసూళ్లకు దిగారు. పుట్లూరు మండలంలో మొత్తం 37 రేషన్‌షాపులు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక వీటిలో 16 దుకాణాల డీలర్‌షిప్‌లు మాత్రమే మారాయి. రెండు రేషన్ షాపులలో వీఆర్వోలు సరుకులను పంపిణీ చేస్తున్నారు. మిగిలిన 19 షాపును వైసీపీ మద్దతుదారులే నిర్వహిస్తున్నారు. వైసీపీ వారికి తహసీల్దారు కార్యాలయంలో కొంతమంది అధికారులు మద్దతుగా ఉన్నట్లు తెలుస్తోంది. కొందరు అధికారులు చేసే తప్పుల కారనంగా మొత్తం కార్యాలయంలో పనిచేసే అందరికీ మరకలు అంటుతున్నాయని పలువురు వాపోతున్నారు.



శేషారెడ్డి, తహసీల్దార్

బఫర్‌స్టాక్ లేదట..

పాత డీలర్లు బఫర్‌స్టాక్‌ను కొత్త డీలర్లకు అప్పగించాల్సి ఉంటుంది. కానీ పుట్లూరు మండలంలో ఓ అధికారి బఫర్ స్టాక్ లేదు ఏమీ లేదు అని బెదిరింపులకు దిగుతున్నారు. బఫర్‌స్టాక్‌లో అవకతవకలు జరిగితే డీలర్లు రెవెన్యూ అధికారులకు చెప్పుకుంటారు. కానీ ఇక్కడ ఆ అధికారే అన్నీ తానై అక్రమాలకు వత్తాసు పలుకుతున్నారు. దీంతో కొత్త డీలర్లు ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాక ఇబ్బంది పడుతున్నారు. బఫర్‌స్టాక్ విషయంలో ఏం చేయాలో తెలియడం లేదని వాపోతున్నారు. ఒక్కొక్క డీలర్‌కు 3 నుంచి 5 క్వింటాళ్లపైనే బియ్యం తేడాలు వస్తున్నాయి. కొత్త డీలర్ల నుంచి వసూళ్లు చేయడం లేదని తహసీల్దారు శేషారెడ్డి అన్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే విచారించి చర్యలు తీసుకుంటామని అన్నారు.

క్రైం కార్నర్

గ్యాంగ్‌రేప్ కేసులో ఆరో నిందితుడి అరెస్టు

- వీరి బాధితులుంటే నిర్భయంగా ఫిర్యాదు చేయండి: ఎస్పీ రత్న



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ రత్న

పుట్టపర్తి రూరల్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన అత్తాకోడలిపై గ్యాంగ్‌రేప్ కేసులో పరారీలో ఉన్న నిందితుడు చాకలి శ్రీనివాస్‌ను అరెస్టు చేసినట్లు ఎస్పీ రత్న తెలిపారు. పుట్టపర్తిలోని జిల్లా పోలీసు కార్యాలయం(డీపీఓ)లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నిందితుడి అరెస్టు వివరాలను ఎస్పీ వెల్లడించారు. ఈనెల 11వ తేదీ అర్ధరాత్రి దాటాక చిలమత్తూరు మండలంలో నిర్మాణంలో ఉన్న మిల్లు వద్దకు ఆరుగురు రెండు బైక్‌లపై వచ్చారు. మిల్లు వాచ్‌మన్ కుటుంబంలోని అత్తాకోడలిపై అత్యాచారానికి ఒడిగట్టారు. బాధితుల ఫిర్యాదు మేరకు చిలమత్తూరు పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిని తీవ్రంగా పరిగణించి, ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటుచేశారు. 48 గంటల్లోనే ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మరో నిందితుడు చాకలి శ్రీనివాసులు కోసం ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటుచేసి, గాలింపు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఈనెల 22న హిందూపురం మండలం పూలకుంట గ్రామ శివారులోని ఆదిరెడ్డి పొలం వద్ద నిందితుడు చాకలి శ్రీనివాసులును అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. నిందితుడిపై హిందూపురం రూరల్ పోలీసుస్టేషన్లో దోపిడీ కేసు, వన్‌టౌన్ స్టేషన్ పరిధిలో కర్ణాటక మద్యం రవాణా కేసులున్నాయన్నారు. పలు అత్యాచార, చోరీ కేసుల్లో నిందితుడని ఎస్పీ వివరించారు.

బాధితులు నిర్భయంగా ముందుకురండి

గ్యాంగ్‌రేప్ నిందితుల బాధితులు ఉంటే నిర్భయంగా ముందుకొచ్చి, జిల్లా పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఎస్పీ రత్న కోరారు. న్యాయం చేస్తామన్నారు. హిందూపురం ప్రాంతంలోని బిట్స్ కాలేజీ, ఇందిరమ్మకాలనీ, గుడ్డం బ్రిడ్జి, గుడ్డం చెరువు, కనుమ, చిలమత్తూరు, లయోలా కాలేజీ, రైల్వేట్రాక్, టేకులోడు, ఆటోనగర్ ప్రాంతాల్లో గతంలో రేప్‌కేసు నిందితులు పలు నేరాలకు పాల్పడ్డారని తెలిసిందనీ, బాధితులు ఉంటే పోలీసులను ఆశ్రయించాలని ఎస్పీ కోరారు.

ప్రాణం తీసిన వాటర్ హీటర్



రోదిస్తున్న కుటుంబసభ్యులు, బంధువులు



శ్రీవల్లి(ఫైల్)

బడికి వెళ్లే సమయమౌతోంది. త్వరగా తయారవ్వాలని బాత్ రూంలోకి వెళ్లింది చిన్నారి శ్రీవల్లి. బకెట్ నీటిలో అప్పటికే హీటర్ ఆన్‌చేసి పెట్టారు. పొరపాటున ఆ చిన్నారి హీటర్‌ను పట్టుకుంది. విద్యుదాఘాతానికి గురై సొమ్మసిల్లి పడిపోయింది. ఆ శబ్దానికి అప్రమత్తమైన కుటుంబ సభ్యులు.. వెంటనే వెళ్లి చూశారు. కదలికలు లేని చిన్నారిని ఆత్రంగా ధర్మవరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే పాప మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ విషాద ఘటన కనగానపల్లి మండలం చంద్రాచర్ల గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పసల నరసింహులు, నాగలీల దంపతులకు ముగ్గురు పిల్లలు. పెద్ద కూతురు శ్రీవల్లి(9) గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతి చదువుతోంది. అనుకోని ప్రమాదం పసి బిడ్డ ప్రాణాలను తీయడంతో కుటుంబ సభ్యులు బోరున విలపించారు. గ్రామంలో విషాదం అలుముకుంది.

- కనగానపల్లి, ఆంధ్రజ్యోతి

కాల్పుల కేసులో కారు స్వాధీనం

బత్తలపల్లి, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని రామాపురం వద్ద ఈనెల 20వ తేదీన కలకలం రేపిన కాల్పుల ఘటనకు సంబంధించి పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. కాల్పులకు పాల్పడిన దుండగుల కారు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. ఈ కాల్పుల కేసును ఎస్పీ రత్న సీరియస్‌గా పరిగణించారు. నిందితులను పట్టుకునేందుకు రెండు బృందాలను ఏర్పాటు చేశారు. ముమ్మర గాలింపు చేపట్టారు. తెలంగాణ గ్యాంగ్ ఉపయోగించిన కారును బుధవారం బత్తలపల్లి పోలీసులు కర్ణాటక రాష్ట్రం శిరిగుప్పలో స్వాధీనం చేసుకున్నారు. బత్తలపల్లికి తీసుకొచ్చారు. తెలంగాణకు చెందిన అరవింద్ తెలంగాణ గ్యాంగ్‌లో కీలకంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. ఇతడు తెలంగాణలో యూట్యూబ్ చానల్ నడుపుతున్నట్లు తెలుస్తోంది. మరో గ్యాంగ్ వారు అన్నమయ్య జిల్లా విరుపల్లె మండలం షికారుపాలెంకు చెందినవారని సమాచారం.వీరి కోసం మరో పోలీసు బృందం తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో గాలిస్తున్నట్లు తెలిసింది. వీరు గతంలో అనేక నేరాలకు పాల్పడినట్లు సమాచారం.

సంక్షిప్తం

జాబ్‌మేళాకు తరలిరండి

అనంతపురం సెంట్రల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు, స్కిల్స్‌కు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు నిర్వహించే జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర నైపుణ్య శిక్షణా జిల్లా అధికారి ప్రతాప్‌రెడ్డి విద్యార్థులను బుధవారం కోరారు. నగరంలోని ఆర్టీసీ బస్టాండ్‌వద్దనున్న మాస్టర్ మైండ్ డిగ్రీ కళాశాలలో ఈనెల 25న జాబ్‌మేళాను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఎస్‌బీఐ, టాటా, కాగ్నాట్, ఇ-సర్వీసెస్ వంటి ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాల ఎంపికకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు వారి సర్టిఫికెట్స్‌తో హాజరుకావాలని కోరారు. వివరాలకు 7075468111, 8317520929 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ బస్సయ్య, ప్రిన్సిపాల్ రమేష్ పాల్గొన్నారు.

పండమేరు పాత బ్రిడ్జి మూసి వేత

అనంతపురం క్రైం, అక్టోబరు 23 : అనంతపురం-కదిరి జాతీయ రహదారిపై ఉన్న పండమేరు పాత బ్రిడ్జిపై వాహనాల రాకపోకలు బంద్ చేశారు. మరమ్మతుల నిమిత్తం మూసివేస్తున్నట్లు అనంతపురం డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం వన్‌టౌన్ సీఐ రాజేంద్రనాథ్ యాదవ్ సిబ్బందితో కలిసి వాహనాలను మళ్లించారు. కదిరి, ధర్మవరం, రాప్తాడు వైపు వెళ్లే వాహనాలను, కదిరి, ధర్మవరం, రాప్తాడు వైపు నుంచి అనంతపురం నగరంలోకి వచ్చే వాహనాల రాకపోకలు కొత్త బ్రిడ్జి మీద సాగించాలని డీఎస్పీ సూచించారు.

మరుగుదొడ్లు నిర్మించుకోండి

శింగనమల, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఎంపీడీఓ నిర్మలకుమారి సూచించారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. మండలానికి 1000 మరుగుదొడ్లు మంజూరు అయ్యాయని, స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఏపీఓ శ్రీదేవి, ఈసీ దామోదర్ పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే సమీక్ష

రాప్తాడు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఎమ్మెల్యే పరిటాలసునీత సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ విజయలక్ష్మి తెలిపారు. ఉదయం 10 గంటలకు సమావేశానికి ఆరు మండ లాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, గృహనిర్మాణ శాఖ అధికారులు, ఏపీఓలు హాజరవుతారన్నారు.

ఐఎంఎల్ డీఎంగా వెంకటనాయుడు

అనంతపురం అర్బన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : స్థానిక ఎంఐఎల్ డిపో మేనేజర్‌గా వెటర్నరీ డాక్టర్ బి వెంకటనాయుడును నియమిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఫారిన్ సర్వీస్ కింద ఏడాది కాల పరిమితితో ఆయన్ను స్థానిక ఐఎంఎల్ డీఎంగా బదిలీ చేశారు. మరో రెండు రోజుల్లో ఐఎంఎల్ డిపో మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉన్నట్లు ఆ సంస్థ అధికారుల ద్వారా సమాచారం.

దొంగతనం కేసులో అరెస్ట్

అనంతపురం క్రైం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్న ఓ నిందితుడిని రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం రాంపల్లికి చెందిన అగ్రహారం రంగస్వామిని బుధవారం అరెస్ట్ చేశారు. అతడి నుంచి 125 గ్రాముల బంగారు నగలు స్వాధీనం చేసుకున్నారు. అతడిపై కర్నూలు జిల్లాలోని మద్దికెర, తుగ్గలి, పత్తికొండ, డోన్, జిల్లాలోని గుత్తి పోలీస్ స్టేషన్లలో దొంగతనాల కేసులున్నాయి. వీటిలో నిందితుడు జైలుకెళ్లొచ్చాడు.

రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి: ఎస్ఎఫ్ఐ

అనంతపురం కల్చరల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : పెండింగ్‌లో ఉన్న రీయింబర్స్‌మెంట్ స్కాలర్ షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉన్నతవిద్యకు సంబంధించి రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్పులు దాదాపు రూ.3480కోట్లు పెండింగ్‌లో ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ రీయంబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28, 29, 30వ తేదీల్లో జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల తహసీల్దార్ కార్యాలయాల వద్ద చేపట్టే నిరసన ప్రదర్శనలను, నవంబరు 6న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

పోలీసు అమరవీరులకు జేసీపీఆర్ నివాళి

అనంతపురం అర్బన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణంలోని పోలీసు అమరవీరుల స్థూపానికి తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి నివాళులు అర్పించారు. ఆయన బుధవారం అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి ఆయన నివాళి అర్పించారు.



యూటర్న్ వద్దు.. బ్రిడ్జి కావాలి

● శింగనమల వాసులు, ప్రయాణికుల డిమాండ్


శివపురం పెద్దమ్మ గుడి వద్ద యూటర్న్ ఏర్పాటు చేసే రోడ్డు

శింగనమల, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): అనంతపురం నంచి తాడిపత్రి వరకు నేషనల్ హైవే సిక్స్ లైన్ రోడ్డు పనులు జరుగుతున్నాయి. ఈ ప నుల్లో శింగనమలకు వెళ్లేందుకు అధికా రులు సరైన మార్గం చూపకపోవడంతో గ్రామస్థులు, ప్రయాణికు లు గందరగోళంలో ఉన్నారు. అధికారులకు ఎన్నిసార్లు వినతులు సమర్పించినా అధికారులు స్పందించకపోవడంతో... శింగనమల ప్రజలు, శింగనమలకు రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శింగనమలకు వెళ్లాలంటే కిలోమీటరు దూరంలో తాడిపత్రి వైపు శివపురం పెద్దమ్మ గుడి వద్ద యూటర్న్ తీ సుకుని వెళ్లాలని హైవే మ్యాప్‌లో ఉంది. అయితే అంతదూరం వెళ్లి తిరిగి రావడం ఎలా సాధ్యమని, అలాకాకుండా శింగనమల మర వకొమ్మ బ్రిడ్జి నిర్మిస్తే శింగనమలకు వెళ్లడానికి మార్గం సులభమవుతుందని ప్రజలు అంటున్నారు. ఇప్పటికే పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదని, కనీసం ప్రజా ప్రతినిధులైనా రోడ్డు సమస్యపై స్పందించి బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేయాలని శింగనమల గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

పెద్దమ్మ గుడి వద్ద యూటర్న్

హైవే పనుల్లో భాగంగా శింగనమల మరవకొమ్మ వద్ద కొండ ప్రాంతాన్ని చీల్చి రోడ్డు వేస్తున్నారు. కిలోమీటర్ దూరంలో శివపురం పెద్దమ్మ గుడి వద్ద శింగనమలకు వెళ్లడానికి యూటర్న్ వేస్తున్నారు. దీంతో శింగనమల మీద వచ్చే వారు అనంతపురం వెళ్లాలన్నా, అనంతపురం వైపు నుంచి శింగనమల వెళ్లాలన్నా కిలోమీటర్ పైగా ప్రయాణించాలి. అదే మరవకొమ్మ వద్ద బ్రిడ్జి చేపడితే దాని కింద నుంచి సర్వీస్ రోడ్డు ద్వారా శింగనమలకు రాకపోకలు సాగించేందుకు అనువుగా ఉంటుదని గ్రామస్థులు చెబుతున్నారు. అంతేగాకుండా యూటర్న్ వద్దకు వెళ్లాలంటే ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతారని వాపోతున్నారు. దీనిపై అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని శింగనమల గ్రామస్థులు, ప్రయాణికులు కోరారు. ఈ మేరకు గ్రామస్థులు శింగనమల రహదారి పోరాట కమిటి పేరుతో అధికారులకు ఎన్నోమార్లు వినతి పత్రాలు అందజేశారు. అయితే అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో ఈనెల 15న పెద్దఎత్తున యువత, గ్రామస్థులు తరలివచ్చి అనంతపురం-తాడిపత్రి హైవే మీద వర్షంలోనే గంటపాటు నిరసన వ్యక్తం చేశారు. అలాగే ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ రెండు రోజుల క్రితం సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు వద్దకు తీసుకెళ్లారు.

ప్రయాణికులు రాత్రి ఎలా వెళ్తారు?



మరవకొమ్మ వద్ద కాకుండా శివపురం పెద్దమ్మ వద్ద యూటర్న్ ఏర్పాటు చేస్తున్నారు. ప్రయాణికు లు అక్కడికి కిలోమీటరు నడిచి వెళ్లాలి. రాత్రి సమ యంలో పోవడానికి ఎలా వీలవుతుంది .ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి మరవ కొమ్మ వద్ద బ్రిడ్జి నిర్మించాలి. **- నిర్మల, శింగనమల**

తప్పకుండా బ్రిడ్జి నిర్మించాలి



ఆరు లైన్ల హైవే వల్ల శింగనమలకు వెళ్లిడానికి సరైన రోడ్డు లేకుండా పోయింది. గ్రామానికి కిలో మీటరు దూరంలో యూటర్న్ ఏర్పాటు చేశారు. మేము అనంతపురం వెళ్లాలంటే ముందుకు వెళ్లి వెక్కిరావాల్సి ఉంటుంది. దీంతో సమయం శ్రమ వృథా. కావున మరవకొమ్మ వద్ద బ్రిడ్జి నిర్మిస్తే మాకు అనుకూలంగా ఉంటుంది.

- వెంకటనారాయణ, శింగనమల

ప్రజాప్రతినిధులు చొరవ చూపాలి



శింగనమలకు వెళ్లే రోడ్డుపై స్థానిక ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలి. మరవ కొమ్మవద్ద బ్రిడ్జి ఏర్పాటుకు కృషి చేయాలి. లేకపోతే శింగనమ లకు వెళ్లే ప్రజలు, ప్రయాణి కులకు అవస్థలు తప్పవు. గ్రామస్తులు బ్రిడ్జి నిర్మాణం కోసం ఎలాంటి పోరాటలకైనా సిద్ధం.

- వెంకటరమణ, శింగనమల

వరద బాధితులకు త్వరలో పరిహారం

● ఎమ్మెల్యే పరిటాల సునీత


వరద బాధితులకు నిత్యావసరాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, కలెక్టర్ వినోద్‌కుమార్, జేసీ శివ్‌నారాయణ్ శర్మ

అనంతపురం రూరల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): పూర్తిస్థాయిలో నష్టపోయిన కుటుంబాలను అచనావేసి త్వరలో ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటిస్తుందని ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. వరద బాధితులకు ప్రభుత్వం అండగా నిలిచింది. ఈ క్రమంలో బుధవారం వారికి అధికారులు, ప్రజాప్రతినిధుల ద్వారా నిత్యవసరాలు పంపిణీ చేపట్టింది. కలెక్టర్ వినోద్‌కుమార్, జేసీ శివ్‌నారాయణ్ శర్మ, ఆర్డీఓ వసంత బాబు, ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా సరుకులకు బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. ఒక వైపు వర్షం కురుస్తున్నా..అందులోనే బాధిత 350 కుటుంబాలకు సాయాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఇది తక్షణసాయంగా బాధిత కుటుంబాలకు అందిస్తున్నామన్నారు. పూర్తిస్థాయిలో నష్టపోయిన కుటుంబాలను అచనావేసి త్వరలో ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటిస్తుందన్నారు. కార్యక్రమంలో డీఎల్‌పీఓ సుమన జయంతి, డీఎల్‌డీఓ లలితబాయి, తహసీల్దార్ మోహన్‌కుమార్, రీసర్వే డిప్యూటి తహసీల్దార్ మంజునాథ్, ఎంపీడీఓ దివాకర్, ఈఓఆర్డీ వెంకటనాయుడు, వీర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, టీడీపీ మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ, మాజీ కన్వీనర్ లక్ష్మినారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జ్ రాగేమురళి తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టాన్ని అంచనా వేయండి

రాప్తాడు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాల వలన జరిగిన పంట నష్టాన్ని అంచనా వేయాలని ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. మండలంలోని బండమీదపల్లి చెరువును బుధవారం ఎమ్మెల్యే పరిశీలించారు. చెరువు కింద ముంపునకు గురైన వరి, చీనీ పంటలు, కోతకు గురైన పంట పొలాలను పరిశీలించారు. బాధిత రైతులను కలిసి వారి కష్టాలను విన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వలనే ప్రస్తుతం ఉమ్మడి అనంతపురం జిల్లాలో వేలాది ఎకరాలు నీట మునిగాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడికి ఫోన్ చేసి రైతులు నష్టపోయిన విషయాన్ని వివరించామన్నారు. ఒకసారి జిల్లాకు వచ్చి పరిశీలించమని తెలుపగా మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. చెరువులు, కాలువలు తెగిపోయిన అంశాలను జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడి దృష్టికి తీసుకెళ్లగా, వాటి మరమ్మతులకు నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారన్నారు. మొత్తం పంట నష్ట వివరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామన్నారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఏపీఎంఐపీ పీడీ రఘునాథ్‌రెడ్డి, ఉద్యానశాఖ అధికారి నరసింహరావు, ఉద్యానశాఖ అధికారి రత్నకుమార్, వ్యవసాయ అధికారి శేఖర్‌రెడ్డి, మండల కన్వీనర్ కొండప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

జగన్... నీ మాటలెవరూ నమ్మరు

● టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిదాస్

అనంతపురం అర్బన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): పరామర్శల పేరుతో జగన్ చెబుతున్న మాయ మాటలను ప్రజలెవరూ నమ్మరని టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిదాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ఐదేళ్ల రాష్ట్రాన్ని గంజాయి వనంగా మార్చిన జగన్ ఇప్పుడు నీతులు మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. శవ రాజకీయాలు చేయడం జగన్‌కు కొత్తేమి కాదని, వైసీపీ హయాంలో 30వేల మంది మహిళలు అదృశ్యమైతే ఇంత వరకు జగన్ ఎందుకు నోరుమెదపలేదని నిలదీశారు.

మాధవ్... స్థాయికి మించి మాట్లాడొద్దు

● జనసేన పార్టీ నగర అధ్యక్షుడు పొదిలి బాబురావు

అనంతపురం ప్రెస్‌క్లబ్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): గోరంట్ల మాధవ్..! భాష భద్రం... స్థాయికి మించి సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌పై ఆరోపణలు చేస్తే తరిమికొడతామని జనసేన పార్టీ నగర అధ్యక్షుడు పొదిలి బాబురావు హెచ్చరించారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్ ఆదేశాల మేరకు బుధవారం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గోరంట్ల మాధవ్ ఎంపీగా ఉన్న సమయంలో దేశస్థాయిలో రాష్ట్ర గౌరవ మర్యాదలను మంటగలిపారన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేని మాధవ్... వెకిలి చేష్టలు చేస్తే.. జనసైనికులు జిల్లా నుంచి తరిమికొడతారని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు అంకె ఈశ్వరయ్య, విజయమ్మ, గ్రంధి దివాకర్, కిరణ్‌కుమార్, అవుకు విజయ్‌కుమార్, ముప్పూరి కృష్ణ, మేదర వెంకటేష్, హుస్సేన్, దరాజ్ బాషా, లాల్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

వినికిడిలోపం ఉన్న 122 మంది గుర్తింపు

అనంతపురం టౌన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): చిన్నారుల కోసం జిల్లా సర్వజన ఆస్పత్రిలో డీఈఐసీ- నేషనల్‌హెల్త్ మిషన్ సంయుక్తంగా ఏర్పాటుచేసిన వినికిడిలోప పరీక్షల శిబిరానికి మంచి స్పందన వచ్చింది. బుధవారం ఉదయం 10గంటల నుంచి ఈ వైద్యశిబిరం కొనసాగించారు. ఉమ్మడి జిల్లాలోని జీరో నుంచి 29ఏళ్ల వయసు వరకు మొత్తం 126మంది పేర్లను నమోదు చేయించారు. వీరందరికి స్పెషలిస్టు చెవిడాక్టర్లు సాంకేతిక యంత్రాలు ద్వారా స్ర్కీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈపరీక్షలలో 122మందిచిన్నారులకు వినికిడిలోపం ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారని డీఈఐసీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నారాయణస్వామి, డీఈఐసీ మేనేజరు రజిత తెలిపారు. ఈవైద్యశిబిరంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఈ.బీదేవి, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ రవికుమార్, ఆస్పత్రిసూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, ఆర్ఎంఓ డాక్టర్ హేమలతతో పాటు పలువురు డాక్టర్లు. సిబ్బంది పాల్గొన్నారు. చిన్నారులు, తల్లిదండ్రులకు స్పందన సంస్థ భోజన వసతి కల్పించింది.

నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందేలా కృషి

● టీడీపీ సీనియర్ నాయకుడు ఎల్ నారాయణచౌదరి


హరియాన్‌చెరువులో దెబ్బతిన్న వరిపంటను పరిశీలిస్తున్న ఎల్ నారాయణచౌదరి

చెన్నేకొత్తపల్లి, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): భారీ వర్షంతో పంట నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందేలా కృషిచేస్తామని టీడీపీ సీనియర్ నాయకుడు ఎల్ నారాయణచౌదరి పేర్కొన్నారు. మండలంలోని హరియన్ చెరువు గ్రామంలో చెరువు ఆయకట్టుకింద బారీ వర్షానికి నీటమునిగిన వరిపంటను అధికారులతో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. పంట నష్టం గురించి బాదిత రైతులతో మాట్లాడారు. నియోజకవర్గంలో జరిగిన పంట నష్టంపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఇప్పటికే వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నా యుడు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఆయన వెంట ఏఓ ఉదయ్‌కుమార్, తహసీల్దార్ సురేశ్‌కుమార్, వీఏఏ సురేశ్, టీడీపీ బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య, మండల కన్వీనర్ ముత్యాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అంకే అమరేంద్ర, ప్రధాన కార్యదర్శి ముత్యాలప్ప, రాజు తదితరులు ఉన్నారు.

పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

● ఏపీ రైతుసంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖరెడ్డి

అనంతపురం కల్చరల్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఏపీ రైతుసంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖరెడ్డి బుధవారం ఓ ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో సోమవారం రాత్రి కుండపోత వర్షం పడడంతో రైతులు సాగుచేసిన పంటలకు పూర్తిగా నష్టవాటిల్లిందన్నారు. అలాగే పంటల బీమా అందేవిధంగా చర్యలు తీసుకోవాలని, దెబ్బతిన్న పంటల ను తొలగించి తిరిగి పంటలు సాగు చేయడానికి ప్రభుత్వం సాయమందించాలని కోరారు.

జలమయమైన కాలనీల్లో భోజన సౌకర్యం

రాప్తాడు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రసన్నాయపల్లి పంచాయతీ కళాకారుల కాలనీ, దండోరా కాలనీలో పండమేరు వంక నీటితో జలమయం కావడంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మండల ఇన్‌చార్జ్ ధర్మవరపు మురళి కాలనీ ప్రజలకు బోజన సౌకర్యం కల్పించారు. ఎంపీడీఓ విజయలక్ష్మి, తహసీల్దార్ విజయకుమారి, పంచాయతీ కార్యదర్శి ప్రేమ్‌కుమార్‌లు పాల్గొని భోజనం అందజేశారు. .

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలి

● కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగ రాష్ట్ర అధ్యక్షుడు దాదాగాంధీ


నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

అనంతపురం న్యూటౌన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ హామీల్లో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు దాదాగాంధీ డిమాండ్ చేశారు. పీసీసీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షుడు మధు సూదన్ రెడ్డి పిలుపు మేరకు బుధవారం దాదాగాంధీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో నిరసన కార్యక్రమం చేపట్టారు. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసిందని గుర్తు చేశారు. ఏపీలో కూటమి ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోంద న్నారు. వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు శివశంకర్ యాదవ్, నాయకులు ఇమామ్, కొండారెడ్డి, శివారెడ్డి, మూర్తి, కవిత, పోలక్క, ఎన్ఎస్ యూఐ నాయకులు నిశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండండి

● విద్యుత్ శాఖ ఎస్ఈ సంపత్‌కుమార్

అనంతపురంరూరల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో విద్యుత్ సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉండాలని జిల్లా విద్యుత్‌శాఖ ఎస్ఈ సంపత్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం రాత్రి అనంతపురం విద్యుత్ డివిజన్‌లోని టౌన్-1,2 పరిధిలోని సిబ్బందికి రైన్ కోట్, హెల్మెట్, స్పేటీ బెల్ట్, గౌసులు, లైవ్ టెస్టర్ సేఫ్టీ సామాగ్రిని అనంతపురం డివిజన్ ఈఈ జే వీ రమేష్‌తోకలసి ఆయన అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఏఓ బాలాజీ వెంకటేష్, టౌన్-2 డిఈఈ శ్రీనివాసులు, కమర్షియల్ డిఈఈ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలి

అనంతపురం విద్య, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఎలాంటి ఆంక్షలు లేని నిరుద్యోగ భృతి వెంటనే ఇవ్వాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేంద్రబాబు డిమాండ్ చేశారు. సీపీఐ స్థానిక కార్యాలయంలో ఆయన బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిరుద్యోగులకు రూ.3 వేలు ఇస్తామంటూ హామీ ఇచ్చిన సీఎం చంద్రబాబు ఇప్పటి వరకు పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వశాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ నోటిఫికేషన్లు ఎప్పుడిస్తారో స్పష్టం చేయాలన్నారు.

కలెక్టర్ ముందుచూపుతో నష్టం తగ్గింది

● ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్


బాధిత కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీచేస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

అనంతపురం రూరల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): కలెక్టర్ వినోద్ కుమార్ ముందుచూపు వలనే వరద నష్టం బాగా తగ్గిందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల కుటుంబాలకు బుధవారం రాత్రి అనంతపురం రూరల్ పంచాయతీ గ్రామ సచివాలయం-2లో నిత్యవసరాల పంపిణీ చేపట్టారు. కలెక్టర్ వినోద్‌కుమార్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హాజరై ఐదు రకాల నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు ఎగువు నుంచి పెద్ద ఎత్తున వరద నీరు వస్తుందని కలెక్టర్ ముందే గుర్తించి అర్ధరాత్రి ఒంటిగంట సమయంలోనే అందర్నీ అప్రమత్తం చేశారన్నారు. దీంతో పంచాయతీ పరిధిలోని ఐదు కాలనీల్లో కొంతమేరకే నష్టం జరిగిందన్నారు. విజయవాడ వరద బాధితులు ఆదుకున్న తరహాలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాలోని బాధితులను ఆదుకుంటారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరికుమార్, ఎంపీడీఓ దివాకర్, ఎంపీటీసీ ఆశాజ్యోతి, కార్యదర్శి శ్రీధర్‌రావు, టీడీపీ నాయకులు నాని, వార్డు సభ్యులు సాలమ్మ, గంగాధర్, షేక్షావలి, మేరి తదితరులు పాల్గొన్నారు.

మహిళా మార్టులు తీసుకొస్తాం: ఎమ్మెల్యే

అనంతపురం అర్బన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : నగరానికి మహిళా మార్టులు తీసుకొ స్తామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ పేర్కొన్నారు. ఆయన బుధవారం తన క్యాంప్ కార్యాలయంలో డీఆర్‌డీఏ, మెప్మా అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పింఛన్ల పంపిణీలో ఎలాంటి అక్రమాలకు తావులకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే ఊపేక్షించేది లేదన్నారు. పింఛన్ల పంపిణీలో రాజకీయాలకు తావులేకుండా చూడాలన్నారు. కమ్యూనిటీ హాల్స్ కావాలని స్వయం సహాయక సంఘాల సభ్యులు కోరుతున్నారని, ఎక్కడైనా ఖాళీ భవనాలు ఉంటే వాటిని ఉపయోగిం చుకోవాలని సూచించారు. లేకపోతే ఎక్కడైనా స్థలం ఉంటే భవనాల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఈశ్వరయ్య, మెప్మా పీడీ విశ్వజ్యోతి, ఏరియా కో ఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు

అనంతపురం క్రైం, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించారు. ఆయన బుధవారం నగరంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో మున్సిపల్ అడిషనల్ కమిషనర్ రామలింగేశ్వర్‌తో కలిసి నగరపాలిక పారిశుధ్య విభాగం అధికారులు, సిబ్బందితో సమావేశమయ్యారు. పలు అంశాలపై సమీక్షించారు. మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమం సందర్భంగా చాలా సమ స్యలు తన దృష్టికి వచ్చాయన్నారు. సిబ్బంది నిర్లక్ష్యం స్పష్టంగా కనిపించిందని, మరోసారి అలాంటివి జరగకూడదని సూచించారు. నగరపాలికన రాష్ట్రంలో ప్రథమస్థానంలో నిలిపే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

ఫైనల్ రౌండ్‌కు ఒడిషా

● ముగిసిన మహిళల జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీలు

అనంతపురం క్లాక్‌టవర్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఒడిషా మహిళల ఫుట్‌బాల్ జట్టు ఫైనల్ రౌండ్‌కు అర్హత సాధించింది. స్థానిక ఆర్డీటీ స్టేడియంలో బుధవారం రాజామాత జీజీబాయి సీనియర్ మహిళల జాతీయస్థాయి ఫుట్‌బాల్ లీగ్ పోటీలు ముగిశాయి. చివరి ఒక మ్యాచ్‌లో మధ్యప్రదేశ్‌పై ఒడిషా జట్టు 12పాయింట్ల తేడాతో విజయం సాధించగా, మరో మ్యాచ్‌లో లడఖ్‌పై అరుణాచల్ ప్రదేశ్ రెండు పాయింట్ల తేడాతో గెలుపొందింది. టోర్నీలో అధికపాయింట్లతో ప్రథమ స్థానంలో నిలిచిన ఒడిషా ఫైనల్ రౌండ్ పోటీలకు అర్హత సాధించింది. ఈ కార్యక్రమంలో రూరల్ డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఏపీ ఫుట్‌బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ డేనియల్ ప్రదీప్, డీఎస్‌డీఓ షఫీ, జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్, కార్యదర్శి మల్లేష్, ఆర్డీటీ ఫుట్‌బాల్ కోఆర్డినేటర్ దాదాకలందర్, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళ హత్య కేసులో ఇద్దరి అరెస్టు

అనంతపురం క్రైం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): గంజాయికి కొన్నేళ్లపాటు బానిసైన ఓ యువకుడు తన జీవితాన్ని మరింత అంధకారం చేసుకున్నాడు. నగరంలోని మహాత్మాగాంధీ కాలనీలో మంగళవారం హత్యకు గురైన గంగమ్మ కేసులో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ హత్య కేసులో కీలకంగా వ్యవహరించిన ప్రకాష్ అనే వ్యక్తి గంజాయికి బానిసయ్యాడు. కొన్నినెలల క్రితం బెంగుళూరులోని రిహాబిలిటేషన్ సెంటర్‌కు వెళ్లాడు. వచ్చిన రెండు వారాలకే హత్యకు పాల్పడినట్లు సమాచారం. ఆమెను హత్య చేసిన అనంతరం ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కున్నాడు. హత్య చేసిన అనంతరం ఆ వ్యక్తి తన స్నేహితుడు హరితో కలిసి బైక్‌లో బయటకు వెళ్లాడు. ఈ హత్యతో సంబంధం లేకపోయినా అతడికి ప్రయాణంలో సహకరించినందుకు కటకటాల పాలయ్యే పరిస్థితి. త్వరలో వివరాలను పోలీసులు మీడియా ఎదుట ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం.

ఎస్‌జీఎఫ్ బ్యాడ్మింటన్ జిల్లా జట్టు ఎంపిక

అనంతపురం క్లాక్‌టవర్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): ఎస్‌జీఎఫ్ బ్యాడ్మింటన్ జిల్లా క్రీడాకారులను ఎంపిక చేశారు. స్థానిక స్మాష్ అకాడమీలో బుధవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్-14) బాల, బాలికల షటిల్ బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు నిర్వహించారు. ఇందులో అండర్-14 బాలుర విభాగంలో యజ్ఞత, ఈశ్వర్‌సాయి, కార్తీక్, దేవేష్‌యాదవ్, జతిన్ ఎంపిక కాగా.. బాలికల్లో యజ్ఞశ్రీ, ముస్కాన్, ధన్యసహస్ర, సిరిరెడ్డి, శాన్వి ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 27వ తేదీ నుంచి మార్కాపురంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్-14 బ్యాడ్మింటన్ పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తారని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ సుగుణాబాయి తెలిపారు. ఎస్‌జీఎఫ్ సిబ్బంది, పీడీలు, కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

మాధవ్... నోరు అదుపులో పెట్టుకో : దేగల కృష్ణమూర్తి

శింగనమల, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : కూటమి నాయకులను విమర్శించే అర్హత మాజీ ఎంపీ గోరంట్లమాధవ్‌కు లేదని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి దేగలకృష్ణమూర్తి మండిపడ్డారు. బుధవారం అయన ఒక ప్రకటనలో మట్లాడుతూ... మాధవ్ నీతి చరిత్ర ఏమిటో అందరికీ తెలుసన్నారు. కనీసం ఆయన ఎన్నికల్లో టిక్కెట్ లేకుండా పోయిందన్నారు. కూటమి ప్రభుత్వంపై మాధవ్ నీవు నోరు అదుపులో పెట్టుకోపోతే తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.

ఉద్యాన రైతుకు కోలుకోలేని దెబ్బ

● 23 ఎకరాల్లో దెబ్బతిన్న పంటలు ● ద్రాక్ష, కర్బూజ, కలింగర పంటలకు తీవ్ర నష్టం ● ఒకే రైతుకు రూ. 1.30 కోట్ల నష్టం



వర్షం వల్ల చెట్టులోనే కుళ్లిన ద్రాక్షపంట, వర్షానికి రాలిన ద్రాక్షపండ్లు, కుళ్లిన ద్రాక్షను చూపుతున్న రైతు ఆదినారాయణ, దెబ్బతిన్న కర్బూజ

కణేకల్లు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షాలకు ఉద్యాన పంటలు సాగు చేసిన రైతులకు కోలుకోలేని దెబ్బ పడింది. పంటలు పూర్తి స్థాయిలో నష్టపోయారు. కణేకల్లు మండలంలోని కణేకల్లు క్రాసింగ్‌లో రైతు ఆదినారాయణ సాగుచేసిన తొమ్మిది ఎకరాల ద్రాక్షపంట, ఏడు ఎకరాల కర్బూజ, మరో ఏడు ఎకరాల కలింగర పంటలు భారీ వర్షానికి దెబ్బతిన్నాయి. ద్రాక్షపంట చేతికి రాగా దాన్ని విక్రయించే సమయానికి వర్షాలు రావడంతో పంటంతా చెట్లలోనే కుళ్లిపోయినట్లు రైతు ఆదినారాయణ ఆవేదన వ్యక్తం చేశాడు. ద్రాక్షపంట కోసం దాదాపు రూ. 30 లక్షలు మేర పెట్టుబడి పెట్టగా పంటపై రూ. 50 లక్షల వరకు ఆదాయం వచ్చేదన్నారు. వర్షం కారణంగా పంటంతా దెబ్బతినడంతో నష్టపోయినట్లు వాపోయాడు. ఏడెకరాలలో కర్బూజ, మరో ఏడెకరాలలో కలింగర పంట సాగుచేశామని ఇందు కోసం దాదాపు రూ. 18 లక్షల మేర పెట్టుబడులు పెట్టామన్నారు. ఆ పంటలు కూడా చేతికొచ్చే సమయంలో వర్షం వల్ల కుళ్లిపోయాయని, దాని నుంచి వచ్చే మరో రూ. 35 లక్షల ఆదాయం కూడా కోల్పోల్సి వచ్చిందన్నారు. మొత్తం రూ. 1.30 కోట్ల మేర తమకు వర్షం వల్ల నష్టం కలిగినట్లు తెలిపాడు. ప్రభుత్వమే విధాలా ఆదుకోవాలని రైతు కోరాడు.

హాస్టల్‌ను తనిఖీ చేసిన న్యాయాధికారి



విద్యార్థితో మాట్లాడుతున్న న్యాయాధికారి

గుంతకల్లుటౌన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): పాతగుంతకల్లులోని బీసీ బాలుర హాస్టల్‌ను బుధవారం రాత్రి గుంతకల్లు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయాధికారి జీ. మంజుల ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా హాస్టల్లో గదులు, వంటశాల, హాజరు పట్టిక, భోజనాన్ని పరిశీలించారు. హాస్టల్లో సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అరక్షిత శిశుమందిరం బాలకల్యాణ ఆశ్రమాన్ని న్యాయాధికారి తనిఖీ చేశారు. ఆశ్రమంలో సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టూటౌన్ సీఐ ఏపీ మస్తాన్, న్యాయవాది తాజుద్దీన్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

మార్పు మనతోనే రావాలి : ఎమ్మెల్యే



బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జేసీ అశ్మిత్‌రెడ్డి

పెద్దవడుగూరు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అందుకు మనతోనే మార్పు రావాలని ఎమ్మెల్యే జేసీ అశ్మిత్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని కొండూరు, వీరన్నపల్లి, కొట్టాలపల్లి గ్రామాల్లో పల్లెపండుగ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ఎమ్మెల్యే గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ నిర్వహణ, రహదారుల నిర్మాణం సమస్యలను ఆయన దృష్టికి ప్రజలు తీసుకురావడంతో త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. చిట్టూరు గ్రామం నుంచి జిల్లాకేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారిలో రూ.16.75 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించే బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కేశవరెడ్డి, దివాకర్‌రెడ్డి, చిన్నగోవిందు, పరమేశ్వర్ రెడ్డి, ప్రసాద్‌యాదవ్, నాగరాజు, హరికృష్ణారావు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన మాజీ ఎమ్మెల్యే



చంద్రబాబుతో జితేంద్రగౌడ్

గుంతకల్లుటౌన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును బుధవారం సాయంత్రం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్రగౌడ్ సచివాలయంలో భేటీ అయ్యారు. ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమస్యలపై జితేంద్రగౌడ్ చర్చించారు.

టీడీపీ, వైసీపీ వర్గీయుల ఘర్షణ

తాడిపత్రి, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గాంధీనగర్‌లో మంగళవారం రాత్రి పాతకక్షల కారణంగా టీడీపీ, వైసీపీ వర్గీయులు ఘర్షణ పడ్డారని పట్టణ సీఐ సాయిప్రసాద్ తెలిపారు. గత కొంతకాలంగా పాతకక్షల కారణంగా మనస్పర్థలు ఉండడంతో మంగళవారం రాత్రి వివాహానికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో ఒకరికొకరు తటస్థపడడంతో టీడీపీ మద్దతుదారుడు సాదక్‌వలి అలియాస్ పండు, వైసీపీ వర్గీయులు మహమ్మద్‌గౌస్ ఘర్షణపడ్డారు. ఈ ఘర్షణలో మహమ్మద్‌గౌస్‌కు రక్తగాయాలయ్యాయి. సాదక్‌వలితోపాటు మరికొంతమందిపై కేసు నమోదుచేసినట్లు తెలిపారు.

డ్వాక్రా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

గుత్తి, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): డ్వాక్రా మహిళలు చిన్న వ్యాపారులు చేసుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం చేయూత ఇస్తుందని మున్సిపల్ కమిషనర్ జబ్బార్‌మీయా, ఛైర్‌పర్సన్ వన్నూర్‌బీ పేర్కొన్నారు. పట్టణంలోని పాతమున్సిపల్ కార్యాలయం వద్ద మెప్మా ఆధ్వర్యంలో బుధవారం పొదుపు సంఘాల మహిళలతో మెప్మా బజారును ఏర్పాటు చేశారు. దీనిని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌బాష, మెప్మా అధికారులు శ్రీనివాసరెడ్డి, చంద్రశేఖర్, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

గుంతకల్లు టౌన్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగసముద్రం గ్రామం ఎనుముల హరిచంద్ర అనే రైతుకు చెందిన ఎద్దు బుధవారం విద్యుదాఘాతంతో మృతి చెందింది. హరిచంద్ర ఉదయం పొలంలో మందులు కొట్టడానికి ఎద్దుల బండిలో వెళ్లాడు. తెగిన విద్యుత్ తీగకు ఎద్దు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందిందని రైతు తెలిపాడు. రూ. 60వేలు నష్టం వాటిల్లిందని రైతు వాపోయాడు.

ఆక్రమణల తొలగింపు

పామిడి, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బీసీసీ రోడ్డుపై ఆక్రమణలను తొలగిస్తున్నారు. బుధవారం పంచాయతీ ఈఓ గోపాల్ మాట్లాడుతూ... బీసీసీ రోడ్డుకు ఇరువైపులా దుకాణాల ముందు ఉన్న షెడ్లు, తోపుడుబండ్ల వల్ల రోడ్డు పూర్తిగా కుచించుకుపోయిందన్నారు. వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ట్రాఫిక్ ఏర్పడి సమస్యాత్మకంగా ఉందని పేర్కొన్నారు. దీంతో ఆక్రమణల తొలగింపును చేపట్టామన్నారు.

చెరువుల పటిష్టతను పరిశీలించండి: ఆర్డీఓ

పెద్దవడుగూరు, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): చెరువుల పటిష్టతపై పరిశీలన చేయాలని గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులు తెలిపారు. అప్పేచర్లలోని చెరువును బుధవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెరువు సామర్థ్యం, కాలువగట్ల భద్రత, నీరు బయటకు వెళ్లే మార్గం తదితర వాటిని పరిశీలించామన్నారు. ప్రస్తుతం అధిక వర్షాలు కురుస్తుండడంతో చెరువుల పటిష్టతపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ముళ్లచెట్ల తొలగింపుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ ఉషారాణి ఉన్నారు.

విశ్వ దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

ఉరవకొండ, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో టీడీపీ నాయకులు రేగాటి నాగరాజు, విజయ్‌భాస్కర్, రామాంజినేయులు మాట్లాడుతూ మంత్రి పేరు జగనన్న కాలనీకి పెట్టడం సబబు కాదని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. ఇళ్ల పట్టాల పంపిణీలో మంత్రి కేశవ్ కృషి ఎంతో ఉందన్నారు. 2011లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వంపైన ఒత్తిడి పెంచి 88ఎకరాల భూమిని స్థలాల కోసం పోరాడింది అప్పటి ఎమ్మెల్యే కేశవ్ అన్నారు. 30ఏళ్లు నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడిన మంత్రి పేరు మీద మెజార్టీ పాలక వర్గ సభ్యులు పయ్యావుల కాలనీకి ఆమోదం తెలిపారన్నారు. సమావేశంలో వార్డు సభ్యులు నిరంజన్ గౌడ్, రామాంజినేయులు, రవి, ప్రభాకర్, రాజేష్, సుంకన్న, వేణు, రమేష్, వరప్రసాద్, సుదర్శన్, లాల్‌స్వామి, ప్రసాద్, గోపాల్ పాల్గొన్నారు.

బీటీ ప్రాజెక్టుకు పెరుగుతున్న ఇన్‌ఫ్లో

● 876 క్యూసెక్కుల నీరు హగరికి విడుదల
● నేడు చెరువులకు విడుదల చేయనున్న ఎమ్మెల్యేలు



పూర్తిస్థాయి నీటితో తొణికిసలాడుతున్న బీటీప్రాజెక్ట్

గుమ్మఘట్ట, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని మధ్యతరహా ప్రాజెక్టుల్లో ఒక్కటైన భైరవాని తిప్ప ప్రాజెక్టుకు గత నాలుగురోజులుగా వరద నీటి ప్రవాహం చేరుతుండడంతో 1654.2 అడుగుల నీటిమట్టం బుధవారం సాయంత్రానికి చేరుకుంది. పూర్తిస్థాయి నీటి మట్టం 1655 అడుగులు (రెండు టీఎంసీలు) కాగా ఇప్పటికే రిజర్వాయర్‌కు వరదనీరు 3,800 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతుండడంతో ముందస్తుగా మంగళవారం అర్ధరాత్రి 6వ గేట్ ద్వారా 876 క్యూసెక్కుల నీటిని గేట్ ఎత్తి హగరికి విడుదల చేశారు. రాత్రి వేళలో ఏ క్షణంలోనైనా ఇన్‌ఫ్లో పెరిగితే మరికొన్ని గేట్లు ఎత్తే అవకాశం ఉందని ఇరిగేషన్ అధికారులు పేర్కొన్నారు. ఎడమకాలువ పరిధిలో గుమ్మఘట్ట, కలుగోడు, భూపసముద్రం చెరువులు ఉండడంతో వాటిని నింపేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గురువారం ఎడమకాలువ ద్వారా చెరువులకు నింపేందుకు నీరు విడుదల చేయనున్నట్లు తెలిపారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు చేతుల మీదుగా కుడి, ఎడమ కాలువల పరిధిలోని చెరువులకు గేట్లు ఎత్తి నీరు విడుదల చేయనున్నట్లు అధికారులు తెలిపారు. పర్యాటకుల సందడి నెలకొంది.

హెచ్చెల్సీ మరమ్మతులకు రూ.35 కోట్లు : ఎమ్మెల్యే



మాట్లాడుతున్న కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): తుంగభద్ర ఎగువకాలువ తక్షణ మరమ్మతులకు రూ. 35 కోట్లు మంజూరయినట్లు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం ఆయన ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఏమాత్రం నిధులు తెప్పించకుండా మరమ్మతులు కూడా చేయకపోవడంతో పరిస్థితి దారుణంగా ఉందన్నారు. హెచ్‌ఎల్‌ఎంసీ పరిధిలో ప్రధాన కాలువ పూర్తిగా దెబ్బతినిందన్నారు. కొన్ని చోట్ల యూటీలు పైకి లేచాయన్నారు. కాలువలో నీరు ప్రవహించడానికి అవకాశం లేని చోట యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించామని తెలిపారు. కాలువ ఆధునికీకరణ పనులు పూర్తిగా నిలిచిపోవడంతో కనీసం అధిక నీటిని తెచ్చుకునే పరిస్థితి కూడా లేదన్నారు. టీబీ డ్యాంలో వరదలు ఉప్పొంగినా నీరు అధికంగా తీసుకోలేక పోతున్నామన్నారు. ముఖ్యమంత్రిని కలిసి తుంగభద్ర ఎగువకాలువ పనులను చేపట్టాలని కోరామన్నారు. జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కూడా అసెంబ్లీలో మాట ఇచ్చారన్నారు. హెచ్చెల్సీ దుస్థితి గురించి టీబీడ్యాంకు మంత్రి వచ్చినపుడు కూడా వివరించామన్నారు. ఇన్ని ప్రయత్నాలు చేసినపుడు తాజాగా అత్యవసరంగా 11 పనులకు రూ. 35 కోట్లు ముఖ్యమంత్రి మంజూరు చేశారన్నారు. ఇందులో 9 పనులు హెచ్‌ఎల్‌ఎంసీ పరిధిలో ఉన్నాయన్నారు. కణేకల్లు ట్యాంకు ఔట్‌ఫాల్ గేట్లు అమర్చడంతో పాటు 105 వ కి.మీ. నుంచి బలహీనంగా ఉన్న చోట్ల మరమ్మతులు చేయడానికి నిధులు మంజూరయ్యాయన్నారు.

బకాయిలు చెల్లించాలి : ఏఐఎస్‌ఎఫ్

కళ్యాణదుర్గంరూరల్/ ఉరవకొండ/ తాడిపత్రి/ రాయదుర్గంరూరల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన డబ్బులు విడుదల చేయాలని ఏఐఎస్‌ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించారు. అనంతరం అసిస్టెంట్ కలెక్టర్, ఇన్‌చార్జ్ ఆర్డీవో వినూత్నకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకుండా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ నాయకులు నవీన్, పవన్, హర్షవర్దన్, వర్దన్, సాయి వివేక్, పాల్గొన్నారు. ఉరవకొండ తహసీల్దారు కార్యాలయం వద్ద ఏఐఎస్‌ఎఫ్ నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం డీటీ బోగన్న గౌడ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు హరుణ్ రషీద్, రాజు, లెనిన్ పాల్గొన్నారు. తాడిపత్రిలో ఏఐఎస్‌ఎఫ్ నాయకులు డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఓబులేసు, రాకేష్, నాగార్జున, నరేంద్ర ఉన్నారు. రాయదుర్గం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. తహసీల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ నాయకుడు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మట్కా నిర్వాహకుడి అరెస్ట్

యల్లనూరు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొడవండ్లపల్లిలో మట్కా నిర్వహిస్తున్న తిరుపతినాయుడు నుంచి రూ.2,02,500 నగదును స్వాధీనం చేసుకున్నట్లు సీఐ సత్యబాబు తెలిపారు. బుధవారం తమకు అందిన సమాచారం మేరకు ఎస్ఐ రాంప్రసాద్ సిబ్బందితో దాడులు నిర్వహించి తిరుపతినాయుడును అరెస్ట్‌చేసి అతనివద్ద నుంచి మట్కా పట్టీలు, నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

సొసైటీలో బోగస్ ఓట్లను తొలగించండి

యాడికి, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని వేములపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలో బోగస్ ఓటర్లను తొలగించాలని టీడీపీ నాయకుడు రామచంద్రారెడ్డి బుధవారం ఎంపీడీఓ వీరరాజుకు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలో 1825 మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 520 మంది బోగస్ ఓటర్లు ఉన్నారని తెలిపారు. వేములపాడు సొసైటీ పరిధిలో 9 గ్రామాలు ఉన్నాయని, ఆయా గ్రామాల్లో బోగస్ ఓటర్లకు ఒక్క సెంటు భూమి కూడా లేదన్నారు. సొసైటీ కార్యదర్శి మహేంద్రను ఎంపీడీఓ కార్యాలయానికి పిలిపించి మాట్లాడారు.

ఇంటికి వెలుగు ఆడపిల్లలు : సీఐ

యాడికి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఇంటికి వెలుగు ఆడపిల్లలు అని యాడికి సీఐ ఈరన్న తెలిపారు. అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్డీటీ ఆధ్వర్యంలో బుధవారం యాడికి హైస్కూల్‌లో విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో ఆడపిల్లలపై వివక్షత చూపడం సరికాదన్నారు. వారిని ఉన్నత చదువులు చదివించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైన ఉందని తెలిపారు. సమావేశంలో ఆర్డీటీ రీజనల్ డైరెక్టర్ లక్ష్మణరావు, డైరెక్టర్ దాదా, ఏటీఎల్ లలిత, సీఓ ఆంజనేయులు, హెచ్ఎం నాగన్న పాల్గొన్నారు.

నిందితుడి అరెస్ట్

యల్లనూరు, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని వెన్నపూసపల్లిలో యువతిని మోసంచేసిన కేసులో బుధవారం సాయంత్రం నిందితుడు ఓబులేసును అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ రాంప్రసాద్ తెలిపారు. రెండు రోజుల క్రితం తనను నమ్మించి మోసం చేశాడని ఓ యువతి ఫిర్యాదు చేసింది. ఈ కేసులో నిందితుడిని కృష్ణాపురం క్రాస్ వద్ద అరెస్ట్‌చేసినట్లు తెలిపారు.

తెగుళ్ల నివారణకు జాగ్రత్తలు పాటించాలి

విడపనకల్లు, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): మిరప పంటలకు సోకే నల్లిపురుగు, బూడిద తెగుళ్ల నివారణకు రైతులు తగిన జాగ్రత్తలు పాటించి కాపాడుకోవాలని డివిజన్ హార్టికల్చర్ అధికారి నెట్టికల్లు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన మిరప రైతులకు నల్లి పురుగు, విల్ట్, బూడిద తెగులు నివారణకు ఏఏ రకాల మందులు వాడాలో అవగాహన కల్పించారు. అనంతరం మండలంలోని మిరప పంటలను పంట పొలాల్లోకి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా హార్టికల్చర్ అధికారి మాట్లాడుతూ మిరప పంటకు నల్లి పురుగు లేదన్నారు. ఇది నల్ల తామర పురుగు మాత్రమే అన్నారు.

భారీ వర్షంతో నీట మునిగిన పంటలు



కానాపురం వద్ద నేలకొరిగిన మొక్కజొన్న పంట

బొమ్మనహళ్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బొమ్మనహళ్ మండలంలో తీవ్ర నష్టాన్ని కలిగించాయి. పంటలు నీట మునిగాయి. రోడ్లు, కల్వర్టులు దెబ్బతిన్నాయి. రాకపోకలు స్తంభించిపోయాయి. వేదావతి హగరి వరదతో మండలంలోని ఏళంజి, మైలాపురం, కానాపురం, బండూరు, గోవిందవాడ తదితర గ్రామాల్లో పత్తి, మొక్కజొన్న, జొన్న, మిరప, వరి పంటలు దాదాపు రెండు వేల ఎకరాల్లో నీట మునిగాయి. కల్లుదేవనహళ్లి, చంద్రగిరి, ఏళంజి, దేవగిరి, బండూరు రోడ్లు దెబ్బతిన్నాయి. కర్ణాటకలో రంగయ్యగుడ్డద జలాశయం నిండడంతో నీటిని దిగువకు విడుదల చేశారు. దీంతో బుధవారం కూడా వేదావతి హగరి ఉధృతి తగ్గలేదు. ఉద్దేహాళ్ వద్ద బళ్లారి - కళ్యాణదుర్గం కాజ్‌వేపై వరదనీరు భారీగా వెళుతోంది. నోటికాడికి వచ్చిన పంట నేలపాలు కావడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోత దశలో ఉన్న వరిపంటలు సైతం నేలకొరిగాయి. నిల్వ వల్ల చీడపీడల బెడద పెరుగుతోందని, దాన్ని నివారించేందుకు మరింత ఖర్చు అవుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

కణేకల్లులో భారీ వర్షం

కణేకల్లు, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): మండల వ్యాప్తంగా బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో వాగులు, వంకలు పొంగిపొర్లాయి. గత నాలుగురోజుల నుంచి వర్షం కురుస్తుండగా వేదావతి హగరి పొంగిపొర్లుతోంది.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

కూడేరు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని స్కంద వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అభిషేక్ అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. కొడిమికి చెందిన అభిషేక్ ద్విచక్రవాహనంలో కూడేరు వైపు వస్తుండగా, అటువైపు నుంచి వెళుతున్న గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రగాయాలయ్యాయి. వెంటనే 108 వాహనంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

వీరాపురంలో డీఎస్పీ పర్యటన

తాడిపత్రి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వీరాపురం గ్రామంలో బుధవారం రాత్రి డీఎస్పీ రామకృష్ణుడు, రూరల్ సీఐ శివగంగాధర్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని, ఏ చిన్న సమస్య వచ్చినా అధికారులకు తెలియజేయాలని సూచించారు. గ్రామంలో చిన్నచిన్న సమస్యలు వచ్చినా సర్దుకొని పోవాలన్నారు.

ఘనంగా ఆవుల జాతర

కళ్యాణదుర్గం రూరల్/రాయదుర్గం రూరల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : మున్సిపాల్టీ పరిధిలోని దొడఘట్ట గ్రామంలో ఆవుల జాతర ఘనంగా నిర్వహించారు. బుధవారం తెల్లవారుజామున ఐదు సంవత్సరాల తరువాత జలధికి ప్రత్యేక పూజలు అనంతరం లక్ష్మీనరసింహస్వామి, రేణుకా యల్లమ్మ సమేతంగా ఊరేగించారు. అనంతరం లక్ష్మీ నరసింహస్వామి చుట్టూ గొర్రెలు, ఆవులను ప్రజలు తిప్పారు. రాయదుర్గం మండలంలోని చదంగొల్లలదొడ్డి గ్రామంలో యాదవుల ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో ఆవులదేవర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలో వెలసిన ఎర్రినాగు ముత్తు ఎల్లమ్మ ఈరన్న దేవతలను గ్రామం బయటకు తీసుకెళ్లి గంగపూజ నిర్వహించారు.



దొడఘట్ట, చదంగొల్లలదొడ్డి గ్రామాల వద్ద స్వాములను ఊరేగిస్తున్న భక్తులు

ఆగిన పనులను పూర్తి చేస్తాం

గుంతకల్లు మునిసిపల్ కమిషనర్ నయీం అహ్మద్

ఇంటర్వ్యూ



గుంతకల్లు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): తాగునీటి కోసం ప్రారంభించిన పనులను పూర్తి చేస్తామని గుంతకల్లు మునిసిపల్ కమిషనర్ నయీం అహ్మద్ తెలిపారు. పట్టణంలో నెలకొన్న సమస్యలపై ఆయన సమాధానాలు ఇలా ఇచ్చారు.

ప్రశ్న: పట్టణానికి తాగునీటిని అందించడానికి హంద్రీనీవాపై అమృత్ పథకం కింద పంప్ హౌస్‌ను నిర్మించడానికి ఐదేళ్ల కిందట పనులు ప్రారంభించారు. ఎప్పుడు పూర్తవుతుంది?

జవాబు: బిల్లుల చెల్లింపులు జరగనందున ఆ పని నిలిచిపోయింది. పాక్షికంగా బిల్లులు చెల్లించైనాసరే పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న: అమృత్ పథకం కింద పైపులైన్ల ఏర్పాటు కోసం రోడ్లను తవ్వి అలాగే వదిలేశారు. సమస్యను ఎప్పుడు పరిష్కరిస్తారు?

జవాబు: ఆ పని పబ్లిక్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో జరిగింది. ఆ శాఖ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లాం.

ప్రశ్న: రాజేంద్రనగర్‌లోని ఎక్సైజ్ పోలీసుస్టేషన్ ఎదుట మురుగు నీరు రోడ్డుపైకి వస్తోంది. సమస్యను ఎప్పుడు పరిష్కరిస్తారు.

జవాబు: అక్కడ మూడు ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. వెంటనే శానిటేషన్ అధికారులను పంపి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న: మూడేళ్ల కిందట వార్డుల్లో డ్రెయిన్లు, రోడ్ల నిర్మాణానికి టెండర్లు జరిగాయి. కానీ పనులను చేపట్టలేదు. ఆ పనులు జరుగుతాయా?

జవాబు: బిల్లులు రావేమో అనే అనుమానంతో కాంట్రాక్టర్లు పనులు చేయలేదు. వారిని పిలిపించి మాట్లాడి పనులు చేయించడమో, రద్దుచేసి, మళ్లీ టెండర్లు పిలవడమో చేస్తాం.

డ్రిప్ పరికరాల తనిఖీ

కూడేరు, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం రైతులకు సబ్సిడీతో సరఫరా చేస్తున్న డ్రిప్ పరికరాలను బుధవారం ఏపీఎంఐపీ ఏపీడీ ఫిరోజ్ ఖాన్ తనిఖీ చేశారు. కూడేరు మండలంలోని చోళసముద్రం, కడదరకుంట, కూడేరు, అంతరగంగ గ్రామాలకు చెందిన రైతులకు సబ్సిడీపై డ్రిప్ మంజూరయింది. దీంతో ఏపీడీ పరికరాలను తనిఖీ చేశారు. ఆయనతోపాటు హెచ్‌ఓ నెట్టికంఠయ్య, డీలర్ నాగరాజు తదితరులు ఉన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే సమావేశాలు

కూడేరు, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): రీ సర్వే తో భూముల సమస్యలు అధికం కావడంతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి వచ్చిన అర్జీలను పరిష్కరిస్తామని తహసీల్దారు మహబూబ్ బాషా పేర్కొన్నారు. బుధవారం చోళసముద్రం గ్రామంలో రీ సర్వేపై గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా భూముల సమస్యలపై 25 అర్జీలు ఇచ్చారని ఆయన తెలిపారు. వీటిని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆయనతోపాటు రీ సర్వే డీడీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నిధుల స్వాహాపై చర్యలు తీసుకోండి

గుంతకల్లుటౌన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నెలగొండ గ్రామంలో తాగునీటి సరఫరా పేరట నిధులు స్వాహా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంపీడీఓ శ్రీకాంత్‌చౌదరికి బుధవారం సీపీఎం నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు మాట్లాడుతూ నెలగొండ గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులను తాగునీటి సరఫరా పేరట అధికారులు, ప్రజాప్రతినిధులు కుమ్మకై స్వాహా చేశారని తెలిపారు. రూ.16 లక్షలు గ్రామ సర్పంచు స్వాహా చేశారని ఆరోపించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సీపీఎం నాయకులు మారుతిప్రసాద్, రమేష్, నాగరాజు, సురేంద్ర, రామునాయక్, తిమ్మప్ప పాల్గొన్నారు.

ఉపాధి హామీ అక్రమాలపై విచారణ చేపట్టాలి

ఉరవకొండ, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ పథకంలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలని సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని ఉపాధి హామీ పథకం కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సామాజిక బృందాల ద్వారా చేపట్టిన తనిఖీల్లో రూ.78 లక్షల అవినీతి జరిగినట్లు వెలుగు చూసిందన్నారు. ఉపాధి హామీ పథకంలో జరిగిన అక్రమాలలో బాధ్యులైన అధికారులపైన చర్యలు తీసుకుని, క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. రూ.78 లక్షలు అవినీతి జరిగితే కేవలం రూ.9లక్షలకు రికవరీకి ఆదేశించడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు రంగారెడ్డి, మధుసూదన్, చెన్నరాయుడు, అబ్బాస్, ఓబులేష్ పాల్గొన్నారు.

మధ్యంతర భృతిని ప్రకటించండి: ఎస్టీయూ

శెట్టూరు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగ, ఉపాధ్యాయులకు 30 శాతం మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు ఎస్. రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. రామాంజనేయులు డిమాండ్ చేశారు. బుధవారం శెట్టూరు మండలంలోని పలు పాఠశాలల్లో ఎస్టీయూ సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగులందరికీ ఐఆర్ ప్రకటించాలని, పీఆర్సీ కమిషన్‌ను నియమించాలని డిమాండ్ చేశారు.

అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

గుంతకల్లుటౌన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయం వద్ద ఉన్న లాడ్జిల్లో అసాంఘిక కార్యకలాపాలను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక కసాపురం పోలీస్ స్టేషన్‌లో బుధవారం సాయంత్రం లాడ్జి యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ లాడ్జిల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కొత్తవ్యక్తులకు గదులను ఇవ్వరాదన్నారు. లాడ్జిలో దిగే వారి ఆధార్కార్డు, పూర్తి వివరాలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఎస్ఐ వెంకటస్వామి పాల్గొన్నారు.

జూదరుల అరెస్ట్

బొమ్మనహళ్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలో పేకాట స్థావరాలు జోరుగా సాగుతున్న నేపథ్యంలో పోలీసులు దాడులు ముమ్మరం చేస్తున్నారు. ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఈ నెల 12న 'జూదం ఆపేదే లేదు' అనే శీర్షికను ప్రచురించడంతో బొమ్మనహళ్ ఎస్ఐ నబీరసూల్ పేకాట స్థావరాలపై దాడులు చేశారు. ఉంతకల్లు, ఎల్‌బీనగర్ గ్రామాలలో పేకాట రాయుళ్లను అరెస్టు చేసి రూ. 34,600 నగదును స్వాధీనం చేసుకున్నారు.

శెట్టూరు : మండలంలోని కరిడిపల్లి గ్రామ పొలాల్లో పేకాట స్థావరాలపై బుధవారం కళ్యాణదుర్గంరూరల్ సీఐ నీలకంఠేశ్వర, ఎస్ఐ రాంభూపాల్‌ల ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఐదుగురు జూదరులను అరెస్టు చేసి వారి నుంచి రూ. 70,170 నగదు, మూడు ద్విచక్రవాహనాలు, ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.